కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ బుధవారం 16 అక్టోబర్ 2024
సంపుటి: 14, సంచిక: 195, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## నేడు ఏపీ కేబినేట్ భేటీ

### పలు కీలక అంశాలపై నిర్ణయాలు




**అమరావతి,అక్టోబర్ 15(నిఘా న్యూస్):** చంద్రబాబు ప్రభుత్వం కొలువు తీరిన అనంతరం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వరుసగా అమలు చేస్తూ వస్తుంది. ఆ క్రమంలో దీపావళి పండగ వేళ మహిళలకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించేందుకు ప్రభుత్వం సమాయత్తమవుతుంది. అందుకోసం బుధవారం అంటే.. అక్టోబర్ 16వ తేదీ ఉదయం సీఎం నారా ..మిగతా 2లో



2

## ఏపీలో విధులు... ఎందుకు నిర్వర్తించలేరు?

### ఐఏఎస్‌లను ప్రశ్నించిన క్యాట్

## సముద్రంపై అధిపత్యాన్ని సాధిస్తేనే...

# అభివృద్ధి జరుగుతుంది

### వికారాబాద్‌లో నేవి రాడార్ కేంద్రం శంకుస్థాపనలో రక్షణమంత్రి రాజ్‌నాథ్

- దేశాభివృద్ధి, రక్షణలో రాజకీయాలు తగవు
- రక్షణరంగ పరికరాల తయారీలో అగ్ర భాగాన హైదరాబాద్
- దేశ భద్రత విషయంలో వీఎల్ఎఫ్ పాత్ర కీలకం
- రాడార్ కేంద్రానికి శంకుస్థాపనలో రక్షణమంత్రి రాజ్‌నాథ్
- రాజకీయాలకు అతీతంగా రక్షణ రంగంలో కేంద్రంతో కలిసి పని చేస్తాం: సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి



**హైదరాబాద్ అక్టోబర్ 15(నిఘా న్యూస్):** పార్టీలు వేరైనా దేశాభివృద్ధిలో అందరూ కలిసి ముందుకెళ్లాలని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. వికారాబాద్ జిల్లా దామగుండం రిజర్వు ఫారెస్టులో రాడార్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన అనంతరం ఏర్పాటు చేసిన సభలో రక్షణ మంత్రి ప్రసంగించారు. అబ్దుల్ కలాం జయంతి నాడు వీఎల్ఎఫ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రాజెక్టుకు ఏర్పాటుకు అన్ని విధాలా అండగా నిలిచిన సీఎం రేవంత్‌రెడ్డికి అభినందనలు తెలిపారు. రక్షణరంగ పరికరాల తయారీలో హైదరాబాద్‌కు గొప్ప పేరుందని, దేశాభివృద్ధిలో తెలంగాణ పాత్ర కీలకంగా మారిందన్నారు. దేశ భద్రత విషయంలో వీఎల్ఎఫ్ పాత్ర కీలకమన్నారు. కమ్యూనికేషన్ విషయంలో ఈ కమాండ్ సెంటర్ ప్రముఖ పాత్ర పోషిస్తుందని రాజ్‌నాథ్‌సింగ్ తెలిపారు. కమ్యూనికేషన్ విషయంలో భవిష్యత్తు దిశగా అడుగులు వేయాలి. సాంకేతిక యుగంలో కమ్యూనికేషన్ అనేక రకాలుగా ఉపయోగ పడుతుంది. కమ్యూనికేషన్ రంగంలో పావురాలు, గుర్రాల నుంచి ఇక్కడి వరకు వచ్చాం. తపాలా వ్యవస్థను అనేక ఏళ్లుగా వినియోగించుకున్నాం. ఇప్పుడంతా ఇంటర్నెట్ యుగం. సమాచారం క్షణాల్లో చేరుతోంది. సమాచార ..మిగతా 2లో

## నేవీ రాడార్ స్టేషన్ ఏర్పాటుకు...

## సోయిలోనే ఉండి అనుమతించారా?

కేసీఆర్‌ను ప్రశ్నించాలని, కేటీఆర్‌కు కౌంటర్ ఇచ్చిన కేంద్రమంత్రి బండి
కేసీఆర్ ఎందుకు అనుమతి ఇచ్చారో నిరదీయాలని సలహా
కేసీఆర్ ఫాంహౌస్ ముందు ధర్నా చేయాలని హితవు



2

## సజ్జలపై లుక్ ఔట్ నోటీసు

### తిరుమల లడ్డూ విచారణలో జోక్యం చేసుకోం: డీజీపీ



**అమరావతి అక్టోబర్ 15 (నిఘా న్యూస్):** తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వ్యవహారంలో కేంద్రం చేపట్టే స్వతంత్ర విచారణలో రాష్ట్ర పోలీసుల జోక్యం ఉండదని ఏపీ డీజీపీ ద్వారకా తిరుమలరావు అన్నారు. కల్తీ నెయ్యి కేసులో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్‌ను సుప్రీంకోర్టు అనుమానించలేదని చెప్పారు. ఈ వ్యవహారంలో స్వతంత్ర దర్యాప్తు జరగాలన్న ఉద్దేశంతోనే ప్రత్యేక బృందం ఏర్పాటు చేసిందని వెల్లడించారు. సిట్ సభ్యులుగా సర్వశ్రేష్ఠ త్రిపాఠి, డీఐపీ గోపీనాథ్ జెట్టి పేర్లను పంపామని తెలిపారు. తెదేపా కేంద్ర కార్యాలయం, గన్నవరం పార్టీ ఆఫీస్‌పై దాడి కేసులతో పాటు మరో రెండు కేసులను సీఐడీకి బదిలీ చేసినట్లు డీజీపీ తెలిపారు. వైకాపా నేత సజ్జల రామకృష్ణారెడ్డిపై లుకౌట్ నోటీసు ఉందన్నారు. ఓ కేసులో గుంటూరు జిల్లా ఎస్పీ దీన్ని జారీ చేశారని చెప్పారు.

## మద్యం, ఇసుక వ్యవహారాల్లో...

## తల దూర్చకండి

### 18న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో బాబు సమావేశం

### ప్రభుత్వ కార్యక్రమాలపై దిశా నిర్దేశం



**అమరావతి అక్టోబర్ 15 (నిఘా న్యూస్):** తెలుగుదేశం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భేటీ కానున్నారు. ఈనెల 18న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశం కానున్న సీఎం.. పార్టీ బలోపేతం, సభ్యత్వం, ప్రభుత్వ విధానాలపై చర్చించనున్నారు. మద్యం, ఇసుక వ్యవహారాలలో ఎమ్మెల్యేల జోక్యం చేసుకోవడంపై కూడా ముఖ్యమంత్రి సీరియస్‌గా ఉన్నట్లు సమాచారం. అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీపరంగా ఎమ్మెల్యేలతో తొలిసారిగా చంద్రబాబు భేటీ అవుతున్నారు. అలాగే ఎమ్మెల్సీ ఎన్నికలపై కూడా ఎమ్మెల్యేలకు దిశానిర్దేశర చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. ఈ క్రమంలో సమావేశానికి సంబంధించి ఎజెండాను పార్టీ కేంద్ర కార్యాలయం తయారు చేస్తోంది. కొంతమంది ఎమ్మెల్యేలు నియోజకవర్గాలలో చేస్తున్న దందాలపై కూడా సీఎం చంద్రబాబు వార్నింగ్ ఇవ్వనున్న ట్లు తెలుస్తోంది. మద్యం దుకాణాలను ..మిగతా 2లో

## ప్రతి రంగంలోనూ విజయాలకు ఏఐ ఓ విప్లవాత్మక సాధనం

ఆత్మనిర్భర్‌లో భాగంగా డేటా సెంటర్లు
దేశీయంగా డేటా భద్రంగానే ఉంటుంది
టెలీకమ్యూనికేషన్ స్టాండరైజేషన్ అసెంబ్లీని ప్రారంభించిన మోడీ



**న్యూఢిల్లీ అక్టోబర్ 15(నిఘా న్యూస్):** నాలుగేళ్లకు ఒకసారి జరిగే వరల్డ్ టెలీకమ్యూనికేషన్ స్టాండరైజేషన్ అసెంబ్లీ-2024 ఈవెంట్ ఈ ఏడాది ఢిల్లీలో అట్టహాసంగా మొదల్కెంది. ఈ ఈవెంట్‌ను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియాతో కలిసి ఎగ్జిబిషన్‌లోని స్టాళ్లను పరిశీలించారు. దేశీయ ఆవిష్కరణలు ప్రదర్శించేందుకు నిర్వహించే ఇండియన్ మొబైల్ కాంగ్రెస్ ఈవెంట్ 8వ ఎడిషన్‌ను కూడా ఈ కార్యక్రమంలోనే నిర్వహించారు. ఈ ..మిగతా 2లో




## గ్రూప్-1 ప్రిలిమ్స్ పిటిషన్లను...

## డిస్మిస్ చేసిన హైకోర్టు

### గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షకు లైన్ క్లియర్

**హైదరాబాద్ అక్టోబర్ 15(నిఘా న్యూస్):** గ్రూప్-1 మెయిన్స్ పరీక్షకు ల్కెన్ క్లియర్ అయ్యింది. గ్రూప్ 1 ప్రిలిమ్స్ పిటిషన్లను హైకోర్టు డిస్మిస్ చేసింది. వివిధ కారణాలతో గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షలపై హైకోర్టులో అభ్యర్థులు పలు పిటిషన్‌లు దాఖలు చేశారు. మంగళవారం ఈ పిటిషన్లపై హైకోర్టులో విచారణకు వచ్చింది. గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షలపై దాఖల్కెన రెండు పిటిషన్లను హైకోర్టు కొట్టివేసింది. గ్రూప్ 1లో తప్పుడు ప్రశ్నలను తొలగించాలని ఒక పిటిషన్ దాఖలవగా ప్రిలిమీనరీ కీ లో తప్పులు ఉన్నాయని, కీని ..మిగతా 2లో

## మహారాష్ట్ర, జార్ఖండ్‌లో...

## మోగిన ఎన్నికల నగారా




### మహారాష్ట్రలో నవంబర్ 20న ఒకే విడతలో పోలింగ్

జార్ఖండ్‌లో రెండు విడతల్లో నవంబర్ 13,20న ఎన్నికలు
రెండు రాష్ట్రాల్లోనూ నవంబర్ 23న ఓట్ల లెక్కింపు
ఉత్తరప్రదేశ్‌లో 9 అసెంబ్లీ స్థానాలకు 13న ఉప ఎన్నిక
కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ వెల్లడి

**న్యూఢిల్లీ అక్టోబర్ 15(నిఘా న్యూస్):** మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. మహారాష్ట్రలో నవంబర్ 20న ఒకే విడతలో పోలింగ్ జరుపనున్నట్లు సీఈసీ రాజీవ్ కుమార్ ప్రకటించారు. నవంబర్ 23న ఫలితాలు ప్రకటిస్తారు. గెజిట్ నోటిఫికేషన్ అక్టోబర్ 22న వెలువడుతుంది. నామినేషన్ల గడువు అక్టోబర్ 29వ తేదీతో ముగుస్తుంది. నామినేషన్ల పరిశీలన అక్టోబర్ 30న జరుగుతుంది. నామినేషన్ల ఉపసంహరణ గడువు నవంబర్ 4వ తేదీతో ముగుస్తుంది. నవంబర్ 25వ తేదీలోగా ఎన్నికలు ముగియాల్సి ఉంటుంది. జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలు రెండు విడతలుగా జరుగనున్నట్లు సీఈసీ ప్రకటించారు. తొలి విడత నవంబర్ 13, రెండో విడత నవంబర్ 20న జరుగుతుంది. తొలి విడత ఎన్నికలకు అక్టోబర్ 18న నోటిఫికేషన్ వెలువడుతుంది. అక్టోబర్ 25తో నామినేషన్ల గడువు ముగుస్తుంది. అక్టోబర్ 28న నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. అక్టోబర్ 30తో నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగుస్తుంది. తొలి విడతలో భాగంగా 43 నియోజకవర్గాలకు నవంబర్ 13న పోలింగ్ జరుగుతుంది. రెండో విడత నోటిఫికేషన్ అక్టోబర్ 22న వెలువడుతుంది. అక్టోబర్ 29తో ..మిగతా 2లో



## వైభవంగా సిరిమానోత్సవం

### లక్షలాదిగా తరలి వచ్చిన భక్త జనం

**విజయనగరం అక్టోబర్15 (నిఘా న్యూస్):** ఉత్తరాంధ్రుల ఇలవేల్పు విజయనగరం పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవం మంగళవారం సాయంత్రం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఉత్తరాంధ్రలోని పలు గ్రామాల నుంచి భక్తులు భారీగా తరలి రావడంతో విజయనగరం జన సంద్రంగా మారింది. అమ్మవారి ప్రతిరూపంగా పూజారి బంటుపల్లి వెంకటరావు సిరిమాను అధిరోహించారు. అంజలి రథం, తెల్లటి ఏనుగు రథం, పాలధార, జాలరివల ముందు నడవగా ప్రధాన ఆలయం నుంచి విజయనగరం గజపతుల కోట వరకు ..మిగతా 2లో

## రాష్ట్ర డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఆవిర్భావం

### అధికారులతో సమీక్షించిన సీఎస్ శాంతి కుమారి



**హైదరాబాద్ అక్టోబర్ 15 (నిఘా న్యూస్):** రాష్ట్ర డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఏర్పాటుకు కసరత్తు జరుగుతోంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మంగళవారం సచివాలయంలో డీజీపీ జితేందర్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ..మిగతా 2లో

## భారత్‌పై అంక్షలకు సిద్ధమని...

## కెనడా సంకేతాలు

కెనడా తాత్కాలిక హైకమిషనర్ సహా ఆరుగురు దౌత్యవేత్తల బహిష్కరణ
ప్రో ఖలిస్థానీలను లక్ష్యంగా చేసుకొని కెనడాలో భారత ఏజెంట్లు
ఆ దేశ విదేశాంగ మంత్రి మెలానీ జోలీ



2

## కూటమి ప్రభుత్వంలో...

## జిల్లాలకు ఇన్‌ఛార్జ్ మంత్రులు



2

# నేడు ఏపీ కేబినెట్ భేటీ

**మొదటి పేజీ తరువాయి...**

చంద్రబాబు నాయుడు అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో పలు కీలక ప్రతిపాదనలపై చర్చించి ఓ నిర్ణయం తీసుకునే అవకాశముందని తెలుస్తుంది. వరదప్రభావిత ప్రాంతాల్లో రుణాల రీషెడ్యూల్‌లో స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజుల మినహాయింపుపై నిర్ణయించే అవకాశముందని సమాచారం. అలాగే చెత్త పన్ను రద్దు ప్రతిపాదనపై చర్చించి ఓ నిర్ణయం తీసుకోనుంది. ఇక 13 కొత్త మున్సిపాలిటీల్లో 190 పోస్టుల భర్తీ ప్రతిపాదనపై ఈ కేబినెట్ భేటీలో చర్చించనుంది. రాష్ట్రంలోని వివిధ దేవాలయాలకు పాలక మండళ్ల నియామకంలో చట్ట సవరణ చేసేందుకు పలు ప్రతిపాదనకు రానున్నాయి. వాటిపై చర్చించి కేబినెట్ ఓ నిర్ణయం తీసుకోనుంది. దేవాలయాల పాలక మండలిలో 15 నుంచి 17 మందికి పెంచే ప్రతిపాదనపై చర్చించి ఓ కీలక నిర్ణయం తీసుకోనుంది. పాలక మండళ్లలో ఇద్దరు బ్రాహ్మణులను సభ్యులుగా నియమించే అంశంపై ఈ సందర్భంగా చర్చించనుంది. దేవాలయాల్లో చైర్మన్ సహా 17 మంది పాలక మండలి సభ్యుల నియామకానికి పచ్చ జెండా ఊపే అవకాశముందని తెలుస్తుంది. రాష్ట్రంలో స్వర్ణకారుల వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటుకు ఈ క్యాబినెట్‌లో ఆమోదముద్ర పడనుంది. కూటమి సర్కారు అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రభుత్వ జిఓలు ఉండే ఐనీతిస.జూ.ఐనీల.తిని వెబ్‌సైట్‌ను తిరిగి పునరుద్ధరించాలని నిర్ణయించింది. వైసీపీ హయాంలో అప్ లోడ్ చేయకుండా మాన్యువల్‌గా జారీ చేసిన జీవోలను సైతం జీవో ఐఆర్ సైట్లో అప్ లోడ్ చేయాలని ఈ కేబినెట్‌లో నిర్ణయం తీసుకునే అవకాశముందని తెలుస్తుంది. వైసీపీ హయాంలో రహస్యంగా ఇచ్చిన జీవోలను పబ్లిక్ డొమైన్‌లో ఉంచేందుకు సైట్‌లో ప్రత్యేక బటన్ తీసుకు రావాలని చంద్రబాబు ప్రభుత్వం యోచిస్తుంది. గత ప్రభుత్వం జారీ చేసిన అక్రమ జీవోలు, అడ్డగోలు నిర్ణయాలను ప్రజల ముందు ఉంచాలని ప్రభుత్వం భావిస్తుంది. ఇక యాంటీ నార్కోటిక్స్ టాస్క్‌ఫోర్స్ ద్వారా వచ్చే కేసులను త్వరిత గతిన పరిష్కరించేందుకు స్పెషల్, ఫాస్ట్ ట్రాక్ న్యాయస్థానాలు ఏర్పాటు చేసేందుకు ఈ కేబినెట్‌లో నిర్ణయం తీసుకోనుందని తెలుస్తుంది. అలాగే రాష్ట్రంలో మహిళలపై జరిగిన అఘాయిత్యాలకు సంబంధించి ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటుపై కేబినెట్‌లో చర్చించి ఆమోదించే అవకాశం ఉంది. అదే విధంగా వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించి పలు కీలక నిర్ణయాలకు సవరణలు చేయనుంది. వరదలు వచ్చిన ప్రాంతంలో తనకా, స్టాంపు డ్యూటీ మాఫీ తదితర అంశాలపై ఈ కేబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకోనుంది. నూతన ప్రభుత్వం రూపొందించిన పాలసీలపై ఈ కేబినెట్‌లో చర్చించి, వాటికి సైతం ఆమోద ముద్ర వేసే అవకాశముందని సమాచారం.

## ఏపీలో విధులు... ఎందుకు నిర్వర్తించలేరు..?

**న్యూఢిల్లీ అక్టోబర్15(నిఘా న్యూస్):** ఎపిలో ప్రజలకు సేవ చేసేందుకు ఉన్న ఇబ్బంది ఏమిటని ఐఎఎస్ అధికారులను క్యాట్ ప్రశ్నించినట్లు సమాచారం. రాష్ట్ర పునర్విభజన సందర్భంగా జరిగిన కేటాయింపుల ప్రకారం ఆయా రాష్ట్రాలకు వెళ్లాలంటూ ఈ నెల 9న కేంద్రం జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలని కోరుతూ ఐఏఎస్ అధికారులు వాకాటి కరుణ, కె.ఆమ్రపాలి, ఎ.వాణీప్రసాద్, డి.రొనాల్డ్‌రాస్, జి.సృజనలు కేంద్ర పరిపాలనా ట్రిబ్యునల్(క్యాట్)ను ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై మంగళవారం విచారణ చేపట్టిన క్యాట్ కీలక వ్యాఖ్యలు చేసినట్టు సమాచారం. ఏపీలో ప్రజలు వరదలతో ఇబ్బంది పడుతున్నారు. అలాంటి చోటుకు వెళ్లి వారికి సేవ చేయాలని మీకు లేదా, ఐఏఎస్‌ల కేటాయింపులపై డీవోపీటీకి పూర్తి అధికారాలు ఉన్నాయి. స్థానికత ఉన్నప్పటికీ స్వాపింగ్ చేసుకునే అవకాశం గైడ్‌లైన్స్‌లో ఉందా? అని క్యాట్ ప్రశ్నించింది. వన్ మ్యాన్ కమిటీ సిఫారసులను డీవోపీటీ పట్టించుకోవడం లేదని ఐఏఎస్ అధికారుల తరపు న్యాయవాది క్యాట్ దృష్టికి తెచ్చారు. సింగిల్‌మెన్ కమిటీ సిఫార్సుల ఆధారంగా కేంద్రం ఉత్తర్వులు జారీ చేసే ముందు కమిటీ నివేదికను ఇవ్వలేదన్నారు. ఇది సహజ న్యాయసూత్రాలకు విరుద్ధమని పేర్కొన్నారు. డీవోపీటీ ఉత్తర్వులను రద్దు చేయడంతో పాటు ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న రాష్ట్రాల్లోనే కొనసాగేలా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. ప్రస్తుతం తెలంగాణలో పనిచేస్తున్న వాకాటి కరుణ, ఆమ్రపాలి, వాణీప్రసాద్, రొనాల్డ్‌రాస్‌లు కేంద్రం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ఏపీకి వెళ్లాల్సి ఉంది. ప్రస్తుతం ఏపీలో పనిచేస్తున్న సృజన తెలంగాణకు రావాల్సి ఉంది. ప్రస్తుతం తాము పనిచేస్తున్న రాష్ట్రంలోనే కొనసాగించేలా ఉత్తర్వులు జారీ చేయాలని, కేంద్రం జారీ చేసిన కేటాయింపు ఉత్తర్వులను రద్దు చేయాలని పిటిషన్‌లో కోరారు. కేటాయింపుల సమయంలో కేంద్రం తమ అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకోలేదని తెలిపారు.

## గ్రూప్-1 ప్రిలిమ్స్ పిటిషన్లను... డిస్మిస్ చేసిన హైకోర్టు

**మొదటి పేజీ తరువాయి...**

రీ నోటిఫికేషన్ చేయాలని మరో పిటిషన్‌ను అభ్యర్థులు దాఖలు చేశారు. తప్పుడు ప్రశ్నలు తొలగించి మళ్లీ మెరిట్ జాబితాను విడుదల చేయాలని పిటిషనర్లు కోరారు. ఈ పిటిషన్లపై మంగళవారం హైకోర్టులో విచారణ జరిగింది. త్వరలో గ్రూప్ వన్ మెయిన్స్ పరీక్షలు జరగబోతున్నాయని ఈ సమయంలో న్యాయస్థానం జోక్యం చేసుకుంటే మెయిన్స్ విద్యార్థులు నష్టపోతారని టీజీపీఎస్సీ కోర్టుకు తెలియజేసింది. ప్రభుత్వ వాదనలతో ఏకీభవించిన హైకోర్టు పిటిషన్‌లను కొట్టివేసింది. దీంతో ఈనెల 21 నుంచి గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షలు యథావిధిగా జరగనున్నాయి. మరోవైపు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లు అందుబాటులోకి వచ్చాయి. తెలంగాణ పబ్లిక్ సర్వీసు కమిషన్ వెబ్‌సైట్ నుంచి అభ్యర్థులు ఈ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ నెల 21 నుంచి 27వరకు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు జరగనున్న విషయం తెలిసిందే. ప్రిలిమినరీ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులు మెయిన్స్ పరీక్షలు రాయనున్నారు. ఈ పరీక్షలను హెచ్ఎండీఏ పరిధిలో నిర్వహిస్తున్నారు. హాల్‌టికెట్లు పరీక్ష ప్రారంభమయ్యే ఒక రోజు ముందు వరకు అందుబాటులో ఉంటాయని అధికారులు వెల్లడిరచారు. మెయిన్స్ పరీక్షలు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరగను న్నాయి. అభ్యర్థులు పరీక్ష ప్రారంభానికి కనీసం 30 నిమిషాల ముందుగా పరీక్ష హాల్‌లోకి చేరుకోవాల్సి ఉంటుంది. మధ్యాహ్నం 12.30 గంటల నుంచి 1.30 గంటల వరకు అభ్యర్థులను అనుమతించనున్నట్టు అధికారులు వెల్లడించారు. ఆ తర్వాత వచ్చే వారిని అనుమతించబోమని స్పష్టంచేశారు. మెయిన్స్‌లో భాగంగా ప్రతి అభ్యర్థి ఆరు పేపర్లకు సంబంధించి పరీక్షలు రాయాల్సి ఉంటుంది.

## కూటమి ప్రభుత్వంలో... జిల్లాలకు ఇన్‌ఛార్జ్ మంత్రులు

**అమరావతి అక్టోబర్ 15(నిఘా న్యూస్):** ఏపీ ప్రభుత్వం జిల్లాలకు ఇన్‌ఛార్జ్ మంత్రులను ప్రకటించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. కొందరు మంత్రులకు రెండు జిల్లాల బాధ్యతలు అప్పగించారు. శ్రీకాకుళం- కొండపల్లి శ్రీనివాస్, విజయనగరం- వంగలపూడి అనిత, పార్వతీపురం మన్యం, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ-అచ్చెన్నాయుడు, విశాఖపట్నం- డోలా బాలవీరాంజనేయస్వామి, అల్లూరి సీతారామరాజు- గుమ్మిడి సంధ్యారాణి, అనకాపల్లి- కొల్లు రవీంద్ర, కాకినాడ- పొంగూరు నారాయణ తూర్పుగోదావరి- నిమ్మల రామానాయుడు, ఏలూరు- నాదెండ్ల మనోహర్, పశ్చిమగోదావరి, పల్నాడు- గొట్టిపాటి రవికుమార్, ఎన్టీఆర్- సత్యకుమార్ యాదవ్, కృష్ణా- వాసంశెట్టి సుభాష్, గుంటూరు- కందుల దుర్గేష్, బాపట్ల- కొలుసు పార్థసారథి, ప్రకాశం- ఆనం రామనారాయణరెడ్డి, నెల్లూరు- ఎన్ఎండీ ఫరూక్ నంద్యాల- పయ్యావుల కేశవ్, అనంతపురం- టీజీ భరత్, శ్రీసత్యసాయి, తిరుపతి- అనగాని సత్యప్రసాద్ వైఎస్ఆర్- ఎస్.సవిత, అన్నమయ్య- బీసీ జనార్దన్‌రెడ్డి, చిత్తూరు- మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిలు నియమితులయ్యారు.

# సముద్రంపై అధిపత్యాన్ని సాధిస్తేనే అభివృద్ధి జరుగుతుంది

**మొదటి పేజీ తరువాయి...**



విప్లవం ఇవాళ అనేక దేశాలను దగ్గర చేస్తోంది. విద్య, వైద్య రంగాల్లో కీలకపాత్ర పోషిస్తోంది. ఇంట్లో కూర్చునే అనేక కోర్సులు నేర్చుకునే అవకాశం వచ్చింది. వీఎల్ఎఫ్‌కు సహకరించిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు అన్నారు. నావికారంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు కట్టుబడి ఉన్నాం. కమ్యూనికేషన్ వ్యవస్థను పటిష్ఠం చేసుకోవడం అనివార్యం. ఇండోపసిఫిక్ ప్రాంతంలో పుష్కలంగా ఖనిజ సంపద ఉంది. సముద్రంపై ఆధిపత్యం సాధించిన వాళ్లే మరింత అభివృద్ధి చెందుతారు. సముద్రంపై ఆధిపత్యం ఆంగ్లేయుల విస్తరణకు ఎంతో ఉపయోగపడిరది. అత్యాధునిక పరికరాల ద్వారా రక్షణరంగాన్ని బలోపేతం చేస్తాం. దేశ రక్షణ విషయంలో ఎట్టిపరిస్థితుల్లోనూ రాజీ పడబోము. దేశ రక్షణ, భద్రత విషయంలో ఎలాంటి ఒత్తిళ్లు వచ్చినా వెనక్కి తగ్గం. వీఎల్ఎఫ్ వల్ల స్థానికులపై ఎలాంటి చెడు ప్రభావం ఉండదు. స్థానికులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని రాజ్‌నాథ్‌సింగ్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా మంత్రులు, ప్రజాప్రతినిధులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కేంద్రాన్ని మూడేళ్లలో పూర్తి చేసేందుకు కేంద్రం ప్లాన్ రెడీ చేసింది. వెరీ లో ఫ్రీక్వెన్సీ నేవీ రాడర్ కేంద్రాన్ని ఇక్కడ ఏర్పాటుకు ఎప్పుడో కేంద్రం ఓకే చెప్పింది. ఇన్ని రోజులకు మంగళవారం భూమిపూజ జరిగింది. మధ్యాహ్నం 12 గంటల 55 నిముషాలకు భూమిపూజ జరిగింది. దేశంలోనే అతిపెద్ద రెండో వీఎల్ఎఫ్ నేవీ రాడార్ సెంటర్‌గా దీన్ని 2027 నాటికి పూర్తి చేయాలని కేంద్రం సంకల్పించింది. దీని నిర్మాణానికి 2,900 ఎకరాల అటవీ భూమిని ఈస్టర్న్ నావెల్ కమాండ్‌కు రాష్ట్ర ప్రభుత్వం అప్పగించింది. ఈ భూమి అప్పగింతతో ఇక్కడ రాడార్ స్టేషన్ ఏర్పాటుకు మార్గం సులభమైంది. ఈ రాడార్‌లో సదుపాయాలు కల్పించేందుకు ఈ అటవీ ప్రాంతం చుట్టూ దాదాపు 24 కిలోమీటర్ల మేర రోడ్లు నిర్మిస్తారు. ఇప్పుడు శంకుస్థాపన చేసిన ప్రాంతంలో రాడార్ స్టేషన్‌తోపాటు 2500 మంది నివాసం ఉండేలా టౌన్‌షిప్‌ను నిర్మించనున్నారు. అందులో స్కూల్స్, హాస్పిటల్, ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తారు. ఇక్కడ దాదాపు 500 మందికిపైగా నేవీ ఉద్యోగులు, ఇతర సిబ్బంది పని చేస్తారు. రాడార్ కేంద్రానికి శంకుస్థాపన చేసిన తర్వాత వికారాబాద్ పూడూర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. దేశ రక్షణలో తెలంగాణ రాష్ట్రం మరో కీలక అడుగు ముందుకు వేయబోతోందన్నారు. దేశ రక్షణకు సంబంధించి కీలకమైన డిఫెన్స్, ఎన్.ఎఫ్.సీ లాంటి కేంద్రాలకు హైదరాబాద్ గుర్తింపు పొందింది. కొందరు వీఎల్ఎఫ్‌ను వివాదం చేస్తున్నారు. వీఎల్ఎఫ్‌తో ప్రజలకు అన్యాయం జరుగుతుందని అపోహలు కలిగించే ప్రయత్నం చేస్తున్నారు. తమిళనాడులోనూ 1990లో ఇలాంటిదే ప్రారంభించారు. అక్కడి ప్రజలకు ఎలాంటి నష్టం జరగలేదు. దేశంలో రెండో వీఎల్ఎఫ్ మన ప్రాంతంలో రావడం గర్వకారణమని అన్నారు. ఈ ప్రాజెక్టు ప్రాధాన్యతను తెలంగాణ సమాజం గుర్తించాలి. వివాదాలకు తెరలేపుతున్నవారు దేశ రక్షణ గురించి ఆలోచన చేయాలి. దేశం ఉంటేనే మనం ఉంటాం, మనం ఉంటేనే మన ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. దేశ రక్షణ కోసం ఏర్పాటు చేసే ప్రాజెక్టులను కూడా రాజకీయాల మోసం వివాదం చేసేవారికి కనువిప్పు కలగాలి. 2017లోనే భూ బదలాయింపు, నిధుల కేటాయింపు లాంటి పూర్తి నిర్ణయాలన్నీ గత ప్రభుత్వ హయాంలోనే జరిగాయని తెలియజేశారు. 'ప్రాజెక్టును ప్రారంభించాలని రాజ్ నాథ్ సింగ్ అడగ్గానే మేం కొనసాగించాం. దేశ రక్షణ విషయంలో రాజీ పడొద్దనే పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. పర్యావరణ ప్రేమికులకు నేను ఒకటే చెబుతున్నా దేశం, దేశ ప్రజలు సురక్షితంగా ఉంటేనే పర్యావరణ రక్షణ గురించి ఆలోచించగలం. దేశ భద్రతకు సంబంధించిన ప్రాజెక్ట్ ను వివాదాస్పదం చేయడం సమంజసం కాదు. ఎన్నికలప్పుడు మాత్రమే పార్టీలు, రాజకీయాలు. దేశ రక్షణ విషయంలో కలిసికట్టుగా ముందుకెళ్లాలి. వీఎల్ఎఫ్ ను ముందుకు తీసుకెళ్లేందుకు మా ప్రభుత్వం పూర్తి మద్దతుగా ఉంటుందని తెలిపారు. రాడార్ ఏర్పాటు ప్రాంతంలో గుడికి వచ్చేందుకు ప్రజలకు అనుమతి ఇవ్వాలని రాజ్‌నాథ్‌కు విజ్ఞప్తి చేశారు. ఇక్కడ ఉన్న రామలింగేశ్వర స్వామి ఆలయానికి వచ్చేవారిని అనుమతించాలని కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్‌కు విజ్ఞప్తి చేశారు. ఆలయానికి ఇబ్బందులు కలిగించొద్దని కోరారు. ప్రజల సెంటిమెంట్, విశ్వాసాన్ని గౌరవించి ఆలయానికి వెళ్లేందుకు దారి ఇవ్వాలని కోరారు. ఈ ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసే విద్యా సంస్థల్లో ఈ ప్రాంత ప్రజలకు 1/3వ వంతు సీట్లు కేటాయించాలని రేవంత్ రెడ్డి రాజ్‌నాథ్ సింగ్‌కు విజ్ఞప్తి చేశారు. దేశ భద్రత విషయంలో హైదరాబాద్ వ్యూహాత్మక ప్రాంతమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మన పార్టీలు వేరు కావొచ్చు సిద్ధాంతాలు వేరు కావొచ్చు. దేశ భద్రత, రక్షణ విషయంలో మేం ఎప్పుడూ మీతో కలిసి వస్తాం. దేశ రక్షణ పరికరాల తయారీలో హైదరాబాద్‌కు మంచి పేరుంది. వీఎల్ఎఫ్ ఏర్పాటుకు అత్యంత వ్యూహాత్మక ప్రాంతం వికారాబాద్ జిల్లా. కొందరు లేనిపోని ఆరోపణలు చేస్తూ వివాదాలకు తెరలేపుతున్నారు. దేశ భద్రత ప్రాజెక్టులకు రాజకీయం చేయడం సరికాదు. ఈ ప్రాజెక్టుకు భారాస ప్రభుత్వం అన్ని అనుమతులు ఇచ్చింది. దేశ రక్షణ విషయంలో రాజకీయాలు చేయనివ్వం అని రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తదితరులు కూడా పాల్గొన్నారు.

## నేవీ రాడార్ స్టేషన్ ఏర్పాటుకు సోయిలోనే ఉండి అనుమతించారా?



**వికారాబాద్ అక్టోబర్ 15 (నిఘా న్యూస్):** వికారాబాద్ జిల్లా దామగుండం ఫారెస్ట్‌లో ఏర్పాటు చేస్తున్న నేవీ రాడార్ స్టేషన్ ఏర్పాటుకు శంకుస్థాపన వేళ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. నేవీ రాడార్ స్టేషన్‌ను దామగుండంలో ఏర్పాటు చేయటం వల్ల మూసీ అంతర్ధానమవుతుందంటూ ఆందోళన వ్యక్తం చేస్తూ రాడార్ స్టేషన్ ఏర్పాటును వ్యతిరేకిస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు కేంద్ర మంత్రి బండి సంజయ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఈ క్రమంలోనే రాడార్ వ్యవస్థకు ఎందుకు అనుమతి ఇచ్చారో ముందు ఆయన తండ్రి కేసీఆర్‌ను నిలదీయాలంటూ కేటీఆర్‌కు కౌంటర్ ఇచ్చారు బండి సంజయ్. “ఆనాడు మీరే అనుమతి ఇచ్చి, ఇప్పుడు మీరే వ్యతిరేకిస్తారా అంటూ బండి సంజయ్ సీరియస్ అయ్యారు. దేశ భద్రత వ్యవస్థ ఏర్పాటును వ్యతిరేకించడ మంటే దేశ ప్రయోజనాలను వ్యతిరేకించినట్లేనని బండి సంజయ్ చెప్పుకొచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్‌కు బుద్ధి చెప్పినా మార్పు రాలేదని బండి సంజయ్ విమర్శించారు. వికారాబాద్ జిల్లా దామగుండం అడవుల్లో వీఎల్ఎఫ్ స్టేషన్‌ను ఏర్పాటు చేసుకుంటుండటం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఈ రాడార్ స్టేషన్ ఏర్పాటు అంశం ఇప్పటిది కాదని గత 14 ఏళ్లుగా పెండింగ్‌లో ఉందని పేర్కొన్నారు. అన్ని అడ్డంకులు దాటుకుని భూమి పూజ చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ పదేపదే చొరవ తీసుకోవడంవల్లే ఇది సాధ్యమైందని బండి సంజయ్ వివరించారు. దురదృష్టకరమైన విషయమేమిటంటే.. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఈ రాడార్ వ్యవస్థ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. వికారాబాద్ మండలం పూడురు పరిధిలోని దామగుండం రిజర్వు ఫారెస్ట్‌లో 1174 హెక్టార్ల భూమిని అంటే సుమారు 2900 ఎకరాల స్థలాన్ని రాడార్ స్టేషన్ ఏర్పాటుకు బదిలీ చేస్తూ 2017న డిసెంబర్ 19న జీవో నెంబర్ 44 జారీ చేసింది. అధికారంలో ఉన్నప్పుడు ఆమోదించిన బీఆర్ఎస్ నేతలే ఇవాళ వ్యతిరేకిస్తున్నారంటే ఏమనుకోవాలి. వాళ్ల ద్వంద్వ వైఖరికి ఇదే నిదర్శనం అంటూ బండి సంజయ్ కామెంట్ చేశారు. ఆనాడు కేసీఆర్ ప్రభుత్వం ఆమోదించిన వ్యవస్థను ఆయన కుమారుడి ఆధ్వర్యంలో పార్టీ నేతలు వ్యతిరేంచడం విడ్డూరమని బండి సంజయ్ ఎద్దేవా చేశారు. కేసీఆర్ ఆనాడు సోయిలో ఉండే అనుమతి ఇచ్చారా, లేదా తెలుసుకుంటే బాగుండేదని తనదైన శైలిలో సెటైర్లు వేశారు. కేటీఆర్‌కు నిజంగా చిత్తశుద్ధి ఉంటే కేసీఆర్ ఫాంహౌజ్ ఎదుట ధర్నా చేయాలన్నారు. రాడార్ వ్యవస్థ ఏర్పాటుకు అనుమతిస్తూ భూముల బదలాయింపునకు ఎందుకు అంగీకారం తెలిపారో కేసీఆర్‌ను నిలదీస్తే బాగుండేదంటూ కౌంటర్లు వేశారు.

### బీజేపీ ఎమ్మెల్యే సంచలన వ్యాఖ్యలు

దేశ భద్రతకు సంబంధించి అంశాల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, అన్ని రాజకీయ పార్టీలు రాజీ లేకుండా కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని బండి సంజయ్ తెలిపారు. అయినప్పటికీ బీఆర్ఎస్ నేతలు వ్యతిరేకించడమంటే దేశ భద్రతను వ్యతిరేకిస్తున్నట్లేనని, దేశ రక్షణ వ్యవస్థలను అవమానించిట్లేనని అభిప్రాయపడ్డారు. బీఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్న తీరును తెలంగాణ ప్రజలు అసహ్యించుకుంటున్నారని బండి సంజయ్ వ్యాఖ్యానించారు.

## భారత్‌పై అంక్షలకు సిద్ధమని కెనడా సంకేతాలు

**న్యూఢిల్లీ అక్టోబర్15(నిఘా న్యూస్):** ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్‌సింగ్ నిజ్జర్ హత్య జరిగిన దగ్గరినుంచి భారత్‌తో కయ్యానికి కాలు దువ్వుతోన్న కెనడా తన బుద్ధి మార్చుకోవడం లేదు. ఇప్పుడు ఏకంగా భారత్‌పై ఆంక్షలకు సిద్ధమవుతున్నట్లు కనిపిస్తోంది. ఆ దేశ విదేశాంగ మంత్రి మెలానీ జోలీ ఆ అర్థం వచ్చేలా వ్యాఖ్యలు చేశారు. నిర్ణయం తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నామంటూ రెచ్చగొట్టేలా స్పందించారు. నిజ్జర్ హత్య కేసు అనుమాని తుల జాబితాలో భారత హైకమిషనర్ సంజయ్‌కుమార్ వర్మను చేర్చడంతో ఇరుదేశాల మధ్య సంబంధాలు మళ్లీ భగ్గుమన్నాయి. దీనిపై తాజాగా కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో న్యూఢిల్లీపై కవ్వింపు చర్యలకు పాల్పడ్డారు. నిజ్జర్ హత్య కేసు దర్యాప్తునకు భారత్ సహకరించడం లేదని ఆరోపించారు. అయితే, కెనడా ఆరోపణలు న్యూఢిల్లీ ఎప్పటికప్పుడు ఖండిస్తూనే ఉంది. ఎలాంటి సాక్ష్యాలు ఇవ్వకుండా ఒట్టావా నిరాధార ఆరోపణలు చేస్తోందని మండిపడిరది. ఓటు బ్యాంకు రాజకీయాల్లో భాగంగా కెనడా ప్రభుత్వం మన రాయబారిపై లేనిపోని ఆరోపణలు చేస్తూ, పెద్దఎత్తున బురద జల్లే ప్రయత్నం చేస్తోందని తీవ్ర పదజాలంతో ఆక్షేపించింది. తాజా పరిణామాల నేపథ్యంలో సంజయ్‌కుమార్ వర్మను, మరికొందరు అధికారుల్ని అక్కడినుంచి వెనక్కి తెచ్చేయాలని కేంద్రం నిర్ణయించింది. దిల్లీలోని కెనడా తాత్కాలిక హైకమిషనర్ సహా ఆరుగురు దౌత్యవేత్తల్ని బహిష్కరించాలని కూడా నిర్ణయం తీసుకుంది. వారు ఈనెల 19వ తేదీ రాత్రి 11.59 గంటల్లోగా భారత్‌ను వీడి వెళ్లాలని గడువు విధించింది. ప్రతిగా కెనడా సైతం ఆరుగురు భారత దౌత్యాధికారుల్ని బహిష్కరించాలని నిర్ణయించినట్లు తెలిసింది. ఇది ఇంతటితో ఆగలేదు. ఈసారి గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ పేరును తెరపైకి తెచ్చింది. ఆ గ్యాంగ్‌తో కలిసి భారత ఏజెంట్లు, ప్రో ఖలిస్థానీలను లక్ష్యంగా చేసుకొని కెనడా భూభాగంపై పని చేస్తున్నారంటూ తీవ్రంగా ఆరోపించింది. తాజాగా ఆ దేశ విదేశాంగ మంత్రి మాట్లాడుతూ ఆంక్షల ప్రస్తావన తెచ్చారు. మరోవైపు గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ తో భారత ఏజెంట్లకు సంబంధాలు ఉన్నాయంటూ వ్యాఖ్యానించింది. ఆ గ్యాంగ్‌తో కలిసి భారత ఏజెంట్లు ప్రో ఖలిస్థానీలను లక్ష్యంగా చేసుకొని కెనడాలో పని చేస్తున్నారంటూ ఆరోపించింది. 'కెనడాలో ఉన్న భారత ఏజెంట్లు ప్రో ఖలిస్థానీలను లక్ష్యంగా చేసుకొని లారెన్స్ బిష్ణోయ్ ముఠాతో కలిసి పని చేస్తున్నాయని ఆరోపించింది. ఖలిస్థానీ తీవ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య కేసుకు సంబంధించిన దర్యాప్తు పురోగతి వివరాలను రాయల్ కెనడియన్ మౌంటెడ్ పోలీసులు సోమవారం రాత్రి మీడియాకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. భారత ఏజెంట్లు తమ భూభాగంపై హత్యలు, హింసాత్మక కార్యకలాపాలకు పాల్పడుతున్నారంటూ ఆరోపించారు. కెనడాలోని దక్షిణాసియా కమూనిటీని ముఖ్యంగా ప్రో ఖలిస్థానీలను భారత ఏజెంట్లు లక్ష్యంగా చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ నేర కార్యకలాపాల్లో బిష్ణోయ్ గ్రూప్ కీలక పాత్ర పోషిస్తున్నట్లు తమకు సమాచారం అందిందన్నారు. ఈ గ్యాంగ్‌కు భారత ప్రభుత్వ ఏజెంట్లతో సంబంధాలు ఉన్నట్లు తాము విశ్వసిస్తున్నామంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అయితే, ఈ ఆరోపణలకు ఒట్టావా ఎలాంటి ఆధారాలను చూపకపోవడం గమనార్హం.

## మహారాష్ట్ర, జార్ఖండ్‌లో... మోగిన ఎన్నికల నగారా

**మొదటి పేజీ తరువాయి...**

నామినేషన్ల గడువు ముగుస్తుంది. అక్టోబర్ 30న నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. నామినేషన్ల ఉపసంహరణ గడువు నవంబర్ 1వ తేదీతో ముగుస్తుంది. నవంబర్ 20న రెండో విడత పోలింగ్ జరుగుతుంది. నవంబర్ 23న కౌంటింగ్ జరిపి ఫలితాలు ప్రకటిస్తారు. కాగా, 288 మంది సభ్యులున్న మహారాష్ట్ర అసెంబ్లీ గడువు నవంబర్ 26తో ముగుస్తోంది. ఈలోపు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. 81 స్థానాలున్న జార్ఖండ్ అసెంబ్లీ గడువు వచ్చే ఏడాది జనవరి 5వ తేదీతో ముగుస్తుంది. మహారాష్ట్రలో బీజేపీ, శివసేన, ఎన్‌సీపీతో కూడిన మహాకూటమి ప్రభుత్వం అధికారంలో ఉండగా, జార్ఖండ్‌లో జెఎంఎం అధికారంలో ఉంది. అలాగే ఉత్తరప్రదేశ్‌లోని 9 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికల తేదీని కూడా ఎన్నికల కమిషన్ మంగళవారం ప్రకటించింది. నవంబర్ 13న పోలింగ్ జరుగనుండగా, నవంబర్ 23న ఫలితాలు ప్రకటిస్తారు. మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను కూడా ఇదే రోజు ప్రకటిస్తారు. కాగా, ఉత్తరప్రదేశ్‌లో ఉప ఎన్నికలు జరుగనున్న 9 అసెంబ్లీ స్థానాల్లో మీరాపూర్, కుందర్కి, ఘజియాబాద్, ఖైర్, కర్హాల్, సిషామౌ, ఫూల్పూర్, కతెహారి, మజవాన్ ఉన్నాయి. వీటిలో నాలుగు స్థానాలను సమాజ్‌వాదీ పార్టీ గెలుచుకోగా, బీజేపీ 3, రాష్ట్రీయ లోక్‌దళ, నిషద్ పార్టీ చెరో స్థానం గెలుచుకున్నాయి. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో గెలుపొందిన ఆయా పార్టీల నేతలు తాము గెలిచిన అసెంబ్లీ స్థానాలను వదులుకోవడంతో యూపీలోని 9 అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ ఉప ఎన్నికలు అనివార్యమయ్యాయి. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి యూపీలో ఎదురుదెబ్బ తగలడంతో ఈ అసెంబ్లీ ఉప ఎన్నికలు ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కు గట్టి సవాలనే చెప్పాలి.

## రాష్ట్ర డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఆవిర్భావం

**మొదటి పేజీ తరువాయి...**

ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, ఇతర ఉన్నతాధికారులతో సమావేశమై తెలంగాణ రాష్ట్ర డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఏర్పాటు ప్రతిపాదనల పై చర్చించారు. ఇటీవల రాష్ట్రంలో సంభవించిన వరదలు, లోతట్టు ప్రాంతాలు నీట మునిగిన ఘటనల నేపథ్యంలో అగ్నిమాపక శాఖకు చెందిన 10 బృందాలు, తెలంగాణ స్పెషల్ పోలీస్ బెటాలియన్‌లోని 10 కంపెనీలను వినియోగించి తెలంగాణ రాష్ట్ర డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. సుమారు 2000 మందితో కూడిన బలమైన బలగాలను ఏర్పాటు చేసేందుకు, అవసరమైన బడ్జెట్ కూడా ముఖ్యమంత్రి మంజూరు చేశారని సిఎస్. తెలిపారు. వరదలు, అగ్ని ప్రమాదాలు, ఇతర విపత్తుల సమయంలో అప్రమత్తంగా ఉండేందుకు సిబ్బందికి శిక్షణ ఇవ్వాల్సిన అవసరముందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అన్నారు. వచ్చేనెల మొదటి వారం నుంచి సిబ్బందికి మొదటి బ్యాచ్ శిక్షణను ప్రారంభించాలని ఆమె తెలిపారు. రెస్క్యూ ఆపరేషన్‌లకు అవసరమైన వాహనాలు, రెస్క్యూ పరికరాలు, వ్యక్తిగత రక్షణ పరికరాలు, ఇతర సాధనాల సేకరణ గురించి కూడా సమావేశంలో చర్చించారు. అవసరమైన పరికరాలు, శిక్షణ అందించడం ద్వారా అగ్నిమాపక శాఖలోని 10 బృందాలను ఎస్‌డిఆర్ఎఫ్ స్టేషన్‌లుగా అప్‌గ్రేడ్ చేయనున్నట్లు డిజి ఫైర్ సర్వీసెస్ నాగి రెడ్డి తెలిపారు. అదేవిధంగా బెటాలియన్‌ల నుండి మొత్తం 1000 మంది సిబ్బంది (ఒక్కో సంస్థ 100 మంది సిబ్బందితో కూడినది) అగ్నిమాపక శాఖ సిబ్బందితో సమానంగా శిక్షణ పొందుతారు. ఈ బృందాలను అత్యవసర పరిస్థితిలో సంబంధిత ప్రదేశాలలో అందుబాటులో ఉంచబడతారు. శిక్షణ కోసం ఎన్‌డిఆర్ఎఫ్ సేవలను వినియోగించుకుంటామని ఆయన తెలిపారు.



## వైభవంగా సిరిమానోత్సవం

**మొదటి పేజీ తరువాయి...**

సిరిమాను ఊరేగింపు కన్నుల పండువగా సాగుతోంది. జైపైడిమాంబ.. జైజై పైడిమాంబ అంటూ సిరిమానుపై అరటిపండ్లు విసురుతూ భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. తమ ఆడుపడుచు ఉత్సవాన్ని గజపతుల కుటుంబీకులు విజయనగరం కోట నుంచి వీక్షించారు. మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, గుమ్మిడి సంధ్యారాణి, ఎంపీ అప్పలనాయుడు, పలువురు ఎమ్మెల్యేలు, కూటమి నేతలు, జిల్లా కలెక్టర్ అంబేద్కర్ తదితరులు కోటపై ఆశీనులై అమ్మవారి సిరిమనోత్సవాన్ని తిలకించారు. ఉత్సవాలకు దాదాపు అయిదు లక్షల మందికి పైగా భక్తులు తరలివచ్చినట్టు అంచనా. ప్రభుత్వం రాష్ట్ర పండగగా ప్రకటించిన నేపథ్యంలో రూ.1.30 కోట్లతో ఏర్పాట్లు చేశారు. 2000 మంది పోలీసులు బందోబస్తులో పాల్గొన్నారు.

## మద్యం, ఇసుక వ్యవహారాల్లో తల దూర్చకండి

**మొదటి పేజీ తరువాయి...**

దక్కించుకునేందుకు,దరఖాస్తుల దాఖలు దశలోనే పలువురు ఎమ్మెల్యేలు జోక్యం చేసుకున్న సంగతి తెలిసిందే. మద్యం దుకాణాల కోసం లక్ష దరఖాస్తులు వస్తాయని, తద్వారా రూ.2 వేల కోట్ల ఆదాయం సమకూరుతుందని మొదట అంచనా వేశారు. కానీ మితిమీరిన రాజకీయ జోక్యంతో మొదట్లో చాలా స్వల్ప సంఖ్యలో దరఖాస్తులు అందాయి. దీనిపై ఎక్సైజ్ శాఖలోనూ ఆందోళన వ్యక్తమైంది. జిల్లాల వారీగా జరుగుతున్న దందాలు, నాయకులు ఎలా జోక్యం చేసుకుంటున్న తీరును సూటిగానే వివరించింది. దీనిపై సీఎం కార్యాలయం తీవ్రంగా స్పందించింది. క్షేత్రస్థాయి నుంచి సమాచారం తెప్పించుకుని, దరఖాస్తులను అడ్డుకుంటున్న వారికి వ్యక్తిగతంగా ఫోన్లు చేసి గట్టిగా హెచ్చరించింది. నేరుగా సీఎం కార్యాలయం నుంచి హెచ్చరికలు రావడంతో ఎమ్మెల్యేలు వెనక్కి తగ్గారు. మరోవైపు ఎక్సైజ్ శాఖ కూడా దరఖాస్తుదారులకు ఆన్‌లైన్‌లో ఎక్కువ వెసులుబాటు కల్పించింది. సమాచారం కోసం ఎక్సైజ్ ఆఫీసుల చుట్టూ తిరిగే పనిలేకుండా మొత్తం వివరాలను ఆన్‌లైన్‌లో పెట్టింది. దీంతో దరఖాస్తుల సంఖ్య క్రమక్రమం పెరిగింది. మరోవైపు కొత్త మద్యం షాపుల వ్యవహారంలో తలదూర్చవద్దని కూటమి ఎమ్మెల్యేలకు సీఎం చంద్రబాబు ఇదివరకే హెచ్చరించారు. ప్రభుత్వం పారదర్శకంగా కొత్త షాపులను ఏర్పాటు చేస్తోంది. వాటికి ఎవరైనా దరఖాస్తు చేయవచ్చు. వారిని నియంత్రించడానికి, ఒత్తిడి తేవడానికి ఏ ఎమ్మెల్యే ప్రయత్నించినా ఊరుకొనేది లేదు. వ్యాపారాలు చేసుకొనే హక్కు అందరికీ ఉంది. ఎవరూ అడ్డుకోవద్దు. రాజకీయ పరిపాలన అంటే ప్రతిదానిలో తలదూర్చడం కాదు. ప్రజలకు మంచిచేసే పాలన. ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే ప్రయత్నం చేయవద్దని ఎమ్మెల్యేలను ఉద్దేశించి సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.

## ప్రతి రంగంలోనూ విజయాలకు ఏఐ ఓ విప్లవాత్మక సాధనం

**మొదటి పేజీ తరువాయి...**

సందర్భంగా డేటా సెంటర్ల గురించి రిలయన్స్ జియో ఛైర్మన్ ఆకాశ్ అంబానీ ప్రస్తావించారు. 'ఆత్మనిర్భర్'లో భాగంగా డేటా సెంటర్లను భారత్‌లో నెలకొల్పే సామర్థ్యం ఉన్నందున అవి దేశంలోనే ఉండాలని ఆకాశ్ అన్నారు. డేటా సెంటర్ పాలసీ 2020 ముసాయిదాను నవీకరించే పక్రియను వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. దీంతో భారత్‌లోని డేటా మొత్తం ఇక్కడి డేటా సెంటర్‌లోనే ఉంటుందన్నారు. భారత్ ఏఐ సాంకేతికతను అందిపుచ్చుకోవాలని ఆకాశ్ అంబానీ అన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం ఇలా ప్రతి రంగంలోనూ ముందుకెళ్లేందుకు ఏఐ ఓ విప్లవాత్మక సాధనమని పేర్కొన్నారు. అందుకే ఏఐ, మెషిన్ లెర్నింగ్ డేటా సెంటర్‌లు ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్న కంపెనీలను ప్రభుత్వం ప్రోత్సహించాలన్నారు. మొదటిసారి భారత్‌లో జరుగుతున్న డబ్ల్యూటీఎస్ఏ కార్యక్రమంలో పాల్గొనేందుకు 190 దేశాల నుంచి మూడు వేలమంది పారిశ్రామిక, సాంకేతికత నిపుణులు హాజరయ్యారు. 'ది ఫ్యూచర్ ఈ నౌ' థీమ్‌తో నిర్వహిస్తున్న ఈవెంట్‌లో 120కి పైగా దేశాల నుంచి 400కు పైగా ఎగ్జిబిషన్లు, 900కు పైగా స్టార్టప్‌లు ప్రదర్శించారు. ఈసందర్భంగా కేంద్ర మంత్రి సింధియా దేశీయ టెలికాం గురించి మాట్లాడారు. భారత్‌లో టెలికాం అనేది కేవలం వినోద మాధ్యమం కాదని బ్యాంకింగ్ సేవలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కీలకమైన సమాచారం, గ్లోబల్ కమ్యూనిటీతో కనెక్ట్ అయ్యే సదుపాయాల కోసం వేగంగా విస్తరించిందన్నారు. 5జీ నెట్‌వర్క్ వేగంగా విస్తరిస్తోందన్నారు. స్పామ్ కాల్స్ పెరుగుతున్న తరుణంలో వీటి నియంత్రణకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ప్రముఖ వ్యాపారవేత్త కుమార్ మంగళం బిర్లా పేర్కొన్నారు.

# దాములచెరువులో ఘనంగా పల్లె పండుగ

### హాజరైన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానికి

**చంద్రగిరి, అక్టోబర్ 14 (నిఘా న్యూస్):** పాకాల మండలం దామలచెరువు పంచాయతీ లోని పోలిశెట్టివారిపల్లి, మౌలాలిపేట,రాజీవ్ కాలనిలో డ్రైనేజీ కాలువలకు,సీసీ రోడ్లకు భూమి పూజ మంగళవారం పల్లెపండుగ సందర్భంగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని చేతుల మీదుగా,పాకాల జడ్పిటిసి నంగా పద్మజా రెడ్డి,ఎంపీటీసీ రాజ్యలక్ష్మి,సర్పంచ్,స్థానిక నాయకుల సమక్షంలో చేశారు. మౌలాలిపేటకు విచ్చేసిన ఎమ్మెల్యే కు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని,పాకాల జడ్పిటిసి నంగా పద్మజా రెడ్డి,ఎంపీటీసీ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ గ్రామంలో నిర్వహించిన పల్లెపండుగ సభలో గ్రామ అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక మాజీ ఎమ్మెల్యేకి చెందిన కొంతమంది సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు.వాటిపై స్పందించి సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ప్రజలకు తెలిపిన ఎమ్మెల్యే పులివర్తి నాని పేర్కొన్నారు. జడ్పీ నిధులతో



పోలిశెట్టివారిపల్లి గ్రామంలో ఇరవై లక్షలు,సీసీ రోడ్డుకు ఐదు లక్షలు,మౌలాలిపేటలో ఏడు లక్షల రూపాయలు,రాజీవ్ కాలనీలో ముప్పై నాలుగు లక్షల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు గ్రామంలో డ్రైనేజ్,సీసీ రోడ్లకు భూమిపూజ చేశామని చెప్పారు.అలాగే రాజువ్ కాలనీకి ఆర్వో ప్లాంట్ కూడా మంజూరు చేస్తున్నామని ఎమ్మెల్యే పులివర్తి నాని పేర్కొన్నారు. రాజీవ్ కాలనీలో పల్లె పండుగ కార్యక్రమ ఏర్పాట్లు జింకలమిట్ట చంద్రశేఖర్ నిర్వహించి, డ్రైనేజీ పనులను చేపట్టారు. ఎలక్షన్ సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు పింఛను, పేద ప్రజలకు అన్నా క్యాంటీన్,ప్రతి ఇంటికి మూడు సిలిండర్లు,భూ హక్కు చట్టం రద్దు వంటి హామీలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ దని అన్నారు. అనంతరం పల్లెపండుగ వార్షికోత్సవ సభలో ప్రజల వద్ద నుండి వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఈ.ఓ.పి.ఆర్.డి, ఈ.ఓలు యుగంధర్, మోతి, ఏపిఎం రామ్మోహన్,వివిధ శాఖల అధికారులు, టిడిపి మండల అధ్యక్షుడు బోయపాటి నాగరాజు నాయుడు, కార్యదర్శి పల్గుణ కుమార్, మాజీ వైస్ ఎంపీపీ తలారి బాలశంకర్, మాజీ ఎంపీటీసీ ఇరుగు గురుమూర్తి, టిడిపి నాయకులు కోటి, కుమార్ స్వామి నాయుడు, చిన్నబ్బనాయుడు, చలపతి నాయుడు పురుషోత్తం నాయుడు, జనసేన పార్టీ నాయకులు తలారి గురునాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి నాజీర్, టిడిపి చంద్రగిరి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సావిత్రి, లింగయ్య నాయుడు, ఈశ్వర్ చౌదరి సురేష్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థికి ఎమ్మెల్యే చేయూత



**మల్లాపూర్, అక్టోబర్ 15 (నిఘా న్యూస్):** మల్లాపూర్ డివిజన్ సూర్య నగర్ కాలనీకి చెందిన బొజ్జ సురేష్ కూతురు బొజ్జ తులసి భవాని ఉస్మానియా ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించింది.ఫీజు కట్టలేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న ఉప్పల్ శాసనసభ్యుడు బండారు లక్ష్మారెడ్డి తన స్వంత నిధులతో బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎంబీబీఎస్ కి అయ్యే ఫీజు 29 రూపాయల చెక్కు వారి ఇంటికి వెళ్లి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఎవరైనా ఎంబీబీఎస్ సీటు సాధిస్తే ఫీజు మొత్తం తానే చెల్లిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు వాసు, కుంటి కృష్ణ, అల్లాడి కృష్ణ యాదవ్, వీర స్వామి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనగర్ కాలనీలో 23 లక్షలతో సీసీ రోడ్డు పనులు



**చిలుకానగర్, అక్టోబర్ 15 (నిఘా న్యూస్):** చిల్కానగర్ డివిజన్ లోని శ్రీనగర్ కాలనీలో రూ.23 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను జిహెచ్ఎంసి అధికారులతో కలిసి మంగళవారం కార్పొరేటర్ బన్నాల గీత పర్యవేక్షించారు. అనంతరం వారు మాట్లాడుతూ శ్రీనగర్ కాలనీ బీరప్ప గడ్డతో పోల్చుకుంటే 10 నుంచి 15 ఫీట్లు డౌన్ స్టీమ్ లో ఉండడం వలన వర్షం నీరు ఎక్కువగా నిలిచిపోయే సమస్య నుండి సీసీ రోడ్డుతో పాటు డ్రైన్ కూడా నిర్మించుటకు ప్రణాళికలు సిద్ధం చేశామని త్వరలో ఓపెన్ డ్రైన్ కూడా పూర్తిచేసి శ్రీనగర్ కాలనీలో నీళ్లు నిలవకుండా కావేరి నగర్ కాలువకు వెళ్లే విధంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఈ. ఈ. హరిలాల్, ఏ.ఈ. రాజ్ కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్, బిఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఏదుల్లా కొండల రెడ్డి ,కోకొండ జగన్, అధ్యక్షులు కొండయ్య, గొరిగి మల్లేష్,సాయి, ఐలయ్య, సుదర్శన్ రెడ్డి, సాజిద్ భాయ్ తదితరులు పాల్గొన్నారు.


## కేటీఆర్ ను కలిసిన కార్పొరేటర్ గీత



**చిలుకానగర్, అక్టోబర్ 15 (నిఘా న్యూస్):** దసరా పండుగను పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని కలిసి వారికి శాలువాతో సత్కరించి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ముదిరాజ్ జమ్మి ఆకు(బంగారం) ఇచ్చి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, కోకుండా జగన్ తదితరులు పాల్గొని కేటీఆర్ కు దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## నూకల నరేష్ రెడ్డి ప్రజల గుండెల్లో నిలిచి పోతారు

### నూకల నరేష్ రెడ్డి కి ఘన నివాళులు అర్పించిన మాజీ ఎంపీ నామ



**మహబూబాబాద్, అక్టోబర్ 15 (నిఘా న్యూస్):** జిల్లాలోని మరిపెడ మండలం పురుషోత్తమయ గూడెం గ్రామానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకులు నూకల నరేష్ రెడ్డి ఇటీవల మృతి చెందారు. ఈ మేరకు మంగళవారం నూకల నరేష్ రెడ్డి గ్రామంలో జరిగిన సంస్మరణ సభకి హాజరైన బి.ఆర్.ఎస్ మాజీ లోక్ సభ పక్షనేత,ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు నూకల నరేష్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. నామ వెంట మొండితోక జయకర్, రావూరి శ్రీనివాసరావు, బాణాల వెంకటేశ్వరరావు, రంగిశెట్టి కోటేశ్వరరావు, వాసిరెడ్డి నాగేశ్వరరావు, కనుమూరి వెంకటేశ్వరరావు,కర్నాటి శ్రీను, కొటారి రాఘవరావు, అబ్బూరి రామన్, నామ సేవా సమితి సభ్యులు పాల్వంచ రాజేష్, తాళ్లూరి హరీష్ బాబు, కృష్ణప్రసాద్ తదితరులు ఉన్నారు.

# ఇంపాక్ట్ ట్రైనర్ కోర్సుకు పెబ్బేరు యువకుడి ఎంపిక

**పెబ్బేరు, అక్టోబర్ 15 (నిఘా న్యూస్):** హైదరాబాదులోని ఇంపాక్ట్ ఫౌండేషన్ సర్టిఫైడ్ ట్రైనర్ కోర్సులో శిక్షణ పొందేందుకు వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం శా గ్రామానికి చెందిన యువకుడు గంగబోయిన బుచ్చయ్య ఎంపిక అయ్యాడు. ఈ శిక్షణ సికింద్రాబాద్ లోని మినర్వా హెూటల్ లో ఇంపాక్ట్ ఫౌండర్ సైకాలజిస్ట్ గంపా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో రెండు రోజులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణలో ఉన్న స్థానం నుండి ఉన్నత్తోన్న స్థానం సాధించడం కోసం శిక్షణ ఉపయోగపడుతుందన్నారు. ఈ శిక్షణలో పాల్గొని సర్టిఫికెట్ పొందిన వ్యక్తి




తమ గ్రామం,మండలం, పట్టణం, జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లోనూ, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే అన్ని పాఠశాలల్లోనూ, కళాశాలల్లోనూ,గురుకుల పాఠశాలల్లోనూ, విద్యార్థులకు ఉచిత వ్యక్తిత్వ వికాస శిక్షణ ఇవ్వడానికి అర్హులని పేర్కొన్నారు. ఈ శిక్షణలో పాల్గొన్న గంగబోయిన బుచ్చయ్య ఈ ట్రైనింగ్ తమకు ఎంతగానో ఉపయోగపడిందని, తనకు అందుబాటులో ఉన్న అన్ని పాఠశాలలకు వెళ్లి విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం పొందడంపై శిక్షణ ఇస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో, నేషనల్ సెక్రటరీ సుధీర్ బంధంరావూరి, ఇంపాక్ట్ ట్రైనర్ ద ట్రైనర్ సీనియర్ మెంటర్స్ పాల్గొన్నారు.

# డ్రైనేజీతో రోగాల పాలవుతున్న బస్తీ వాసులు

### పట్టించుకోని జలమండలి అధికారులు

**అంబర్ పేట, అక్టోబర్ 15(నిఘా న్యూస్):** బాగ్ అంబర్ పేట్ డివిజన్ లోని మల్లికార్జున నగర్ లో గత కొద్ది రోజులుగా డ్రైనేజీలు పూర్తిగా నిండుకొని నల్లాలలో కలుషితమైన నీరు సరఫరా అవుతూ తాము నానా ఇబ్బంది పడుతున్న జలమండలి అధికారులు పట్టించుకోవడంలేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రధానంగా మల్లికార్జున్ నగర్ బస్తీలోని పలు ఇండ్లలో కలుషితమైన మురుగు నీరు సరఫరా అవుతుందని వారు తెలిపారు. నెలల తరబడి డ్రైనేజీలు నిండుకొని మురుగు వ్యర్థాలన్నీ రోడ్లపై ప్రవహిస్తూ దుర్గంధ భూరితమైన వాతావరణం నెలకొందని, తద్వారా తాము రోగాల



పాలవుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి తోడు నల్లాలలో కలుషితమైన నీరు వస్తుండడంతో ఆ నీటిని సేవించి పలువురు బస్తీ వాసులు వాంతులు విరోచనాల వారిన పడ్డారని వారు తెలిపారు. ఈ విషయమై స్థానిక జలమండలి అడిక్మెట్ సెక్షన్ అధికారులు సిబ్బందికి ఫిర్యాదు చేసిన వారు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని బస్తి మహిళలులక్ష్మి,మణెమ్మ,భాగ్య, కృష్ణవేణి, కవితలు 'నిఘా న్యూస్'కు తెలిపారు. డ్రైనేజీ మురుగుతో, కలుషిత నీటితో తాము అవస్థలు పడుతున్న చలమండలి అధికారులకు పట్టడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జలమండలి ఉన్నతాధికారులు స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# గురుకులాలకు నూతన భవనాలు నిర్మించండి

### అద్దె చెల్లించలేదని ఉర్సుగుట్టలో గురుకుల పాఠశాలకు తాళం

**హన్మకొండ, అక్టోబర్ 15 (నిఘా న్యూస్):** రాష్ట్ర వ్యాప్తంగా అద్దె భవనాల్లో కొనసాగుతున్న గురుకుల,జ్యోతిరావ్ పూలే/పాఠశాలలు, కాలేజీలను అద్దె భవనాలనుండి విముక్తి కల్పించి నూతన భవనాలను నిర్మించాలని దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం వరంగల్ ఉర్సు గుట్ట ప్రాంతంలో ఉన్న గురుకుల బాలికల పాఠశాలకు గత కొన్ని నెలలుగా అద్దె చెల్లించడం లేదని ఇంటి యజమాని గేటుకు తాళం వేసి,



విద్యార్థులను, ఉపాధ్యాయులను భయటకు పంపడం చాల బాధకరమైన విషయమన్నారు. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందిస్తూ అద్దె చెల్లించలేదని గురుకుల బాలికల పాఠశాలకు తాళం వేసిన ఇంటి యజమానిపై కేసు నమోదు చేయాలనడం సరైందికాదన్నారు. అసలు అద్దె భవనాలు లేకుండా చేసి కొత్తగా నూతన భవనాలను నిర్మించాలని, ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఎటువంటి ఆటంకం కలగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అద్దె భవనాలకు శాశ్వతంగా విముక్తి కల్పించాలని కోరారు.

# ఓటరు నమోదు శాతాన్ని పెంచాలి

### ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకోవాలన్న అదనపు కలెక్టర్

**మేడ్చల్ కలెక్టరేట్, 15 (నిఘా న్యూస్):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో వార్డు మెంబర్ల సహకరంతో 18 ఏళ్లు నిండిన యువత కొత్తగా ఓటరు గుర్తింపు కార్డు నమోదు చేసుకునేలా పార్టీల ప్రతినిధులు చొరవ తీసుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ విసి హాల్ లో డిఆర్ఓ హరిప్రియతో కలిసి అదనపు కలెక్టరు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పార్టీల ప్రతినిధులతో వారు మాట్లాడుతూ జిల్లాలో 18 ఏళ్లు నిండిన యువత శాతం ఎక్కువగా ఉన్నప్పటికి, ఓటరు నమోదు శాతం పెరగడం లేదని అన్నారు. ఇందుకు వార్డు మెంబర్ల భాగస్వామ్యంతో యువత కొత్తగా ఓటరు గుర్తింపు కార్డు నమోదు చేసుకునేలా చూడాలని పార్టీ ప్రతినిధులను కోరారు. జిల్లాలో ఓటరు నమోదు శాతాన్ని పెంచాలన్నారు. భారత ప్రభుత్వ ఎన్నిక కమీషన్ సూచనల మేరకు జిల్లాలో ఓటర్లకు అనుకూలంగా ఉండేలా, 1500 మందికి ఒక పోలింగ్ బూతు ప్రకారం జిల్లాలో అదనంగా 38 పోలింగ్ బూతులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో అదనంగా నియోజక వర్గాల



వారిగా మేడ్చల్ నందు 21, మల్కాజిగిరిలో 7, కుత్బుల్లాపూర్ లో 10 పోలింగ్ బూతులను ఏర్పాటు చేయడంతో, ప్రస్తుతం జిల్లాలో 2435 పోలింగ్ బూతులు ఉన్నాయన్నారు. ఓటర్లకు సమీపంగా, సౌకర్యవంతంగా ఉండేలా పరిశీలించి ఈ బూతులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదనంగా ఏర్పాటు చేసిన పోలింగ్ బూతుల నంబర్ల సవరింపులో కొన్ని బూతుల నంబర్లు మారుతాయని, బూతు పోలింగ్ అధికారులు ఈ మార్పు పై ఓటర్లకు అవగాహన కల్పించాలని అదనపు కలెక్టరు తెలిపారు. ఈ కార్యక్రమంలో కీసర ఆర్డిఓ ఉపేందర్ రెడ్డి, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ రాజేశ్వర్ రెడ్డి, పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై యువతకు అవగాహన

### అడ్డగూడూరు సబ్ ఇన్స్పెక్టర్ డి.నాగరాజు

**అడ్డగూడూరు, అక్టోబర్ 15 (నిఘా న్యూస్):** సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని అడ్డగూడూరు సబ్ ఇన్స్పెక్టర్ డి.నాగరాజు అన్నారు. మంగళవారం అడ్డగూడూరు మండల కేంద్రంలో అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉంటూనే, డయల్-100పై అవగాహన కలిగి ఉండాలని ప్రజలకు సూచించారు. సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండి డయల్-100పై అవగాహన కలిగి ఉండాలని సబ్ ఇన్స్పెక్టర్ ప్రజలకు సూచించారు. ఏదైనా సమస్య ఎదురైనప్పుడు పోలీసుల సాయం పొందాల్సి వస్తే, వెంటనే డయల్-100కు కాల్ చేయాలని చెప్పారు. అపరిచితుల నుంచి ఎస్ఎంఎస్, ఈ మెయిల్, వాట్సప్‌ల ద్వారా వచ్చే బ్లూ కలర్ లింక్స్‌ను క్లిక్ చేస్తే, మీ మొబైల్‌లోని డేటా మొత్తం సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి పోతుందని హెచ్చరించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930కు కాల్ చేయాలన్నారు. మాదక ద్రవ్యాల వినియోగంతో జరిగే



నష్టాలు, పోక్సో కేసుల పర్యవసానాలు, సీసీ కెమెరాల ఉపయోగాలు, రైతు లు భూమిని తాకట్టు పెట్టి రుణాలు తీసుకునే సమయంలో మోసపోకుండా ఉండేందుకు తీసుకోవా ల్సిన జాగ్రత్తలపై అవహగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వెంకన్న, కానిస్టేబుల్ బి.శ్రీను, పోలీసు సిబ్బంది తదతరులు పాల్గొన్నారు.



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ తలారి రాణి నర్సింలును మాజీ సర్పంచ్ తన్నీరు గౌతం రావు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వనాథం బొబ్బిలి హన్మంత్ తదితరులు పాల్గొన్నారు.

*-ముస్తాబాద్, అక్టోబర్ 15 (నిఘా న్యూస్):*

## అబ్దుల్ కలాం జీవితం యువతకు ఆదర్శం



**శ్రీకాకుళం, అక్టోబరు 15 (నిఘా న్యూస్):** అబ్దుల్ కలాం జీవితం యువతకు ఆదర్శం కావాలని అమ్మఒడి పాఠశాల డైరెక్టర్ బి. శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం టెక్కలి ఆర్టీసీ కంప్లెక్స్ సమీపంలో గల అమ్మఒడి పాఠశాలలో ఎ.పి.జే.అబ్దుల్ కలాం జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలాం నలభై విశ్వవిద్యాలయాల నుండి ఏడు గౌరవ డాక్టరేట్లను,1981లో పద్మభూషణ్,1990 లో పద్మవిభూషణ్ తో సత్కరించారు.1997లో భారత రత్నను అందుకున్నారు. అంతకు ముందు అబ్దుల్ కలాం చిత్ర పటానికి పూల మాల వేసి జయంతి వేడుకలు నిర్వహించారు. అబ్దుల్ కలాం గొప్పతనం, మన దేశానికి చేసిన సేవలు వివరించారు. చివరగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామోదర కలాం జీవితం నుండి మనం ఎంతో నేర్చుకోవాలని, ఉన్నత విద్యా సాధనకు పేదరికం ఆటంకం కాదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పుష్పలత, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

### ఆటో డ్రైవర్లకు పోలీసుల హెచ్చరిక



**నాచారం, అక్టోబర్ 15 (నిఘా న్యూస్):** నాచారం పోలీస్ స్టేషన్ లో సీఐ రుద్వేల్ కుమార్ , ట్రాఫిక్ సిఐ మాధవి ట్రాఫిక్ అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. నాచారంలో గత రెండు నెలలుగా ట్రాఫిక్ వల్ల ఆక్సిడెంట్ దినదినం పెరుగుతున్న ట్రాఫిక్ వల్ల ఎక్కడో ఒకచోట యాక్సిడెంట్లు జరుగుతూనే ఉన్నాయి. అలా జరగడానికి గల కారణాలు రాంగ్ రూట్లో ప్రయాణించడం వల్ల నడిరోడ్డుపై ఎక్కడపడితే అక్కడ ఆగడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. డ్రైవింగ్ చేసే ప్రతి వ్యక్తి మానసిక స్థితి బలంగా ఉండాలి. ఏదో ఒక కారణం వల్ల ఏదో ఒకచోట నిత్యం యాక్సిడెంట్లు జరుగుతూనే ఉన్నాయి. వాటిని కంట్రోల్ చేయడానికి సరైన రూట్లలో ప్రయాణించి ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చి మీ కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని నడవ వలసినదిగా కోరారు. అలాగే ఆటో స్టాండ్ల వద్ద ఆటోలో కూర్చొని అసాంఘిక కార్యకలాపాలు ఏమైనా జరిగినట్లు మా దృష్టికి వస్తే తగిన చర్యలు తీసుకుంటాం అలాగే మీరు ప్రయాణించే ప్రాంతాలలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగినట్లు మీ దృష్టికి వస్తే మాకు ఇన్ఫర్మేషన్ ఇవ్వండను పోలీసులు కోరారని ఆటో యూనియన్ అధ్యక్షులు మారయ్య తెలిపారు.

## సైదాబాద్ జువైనల్ హెూమ్ లో మంత్రి సీతక్క



**సైదాబాద్, అక్టోబర్ 15 (నిఘా న్యూస్):** సైదాబాద్ లోని జువైనల్ హెూంను మంత్రి సీతక్క సందర్శించారు. విద్యార్థుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. జువైనల్ హెూమ్ అంటే పరివర్తన కేంద్రం అని, ఇక్కడ నుంచి మంచి లక్షణాలతో బయటకు వెళ్లాలన్నారు. మానసికంగా బలోపేతం అవుతూ మంచి పౌరులుగా ఎదగాలని మీతల్లితండ్రులు గర్వించే స్థాయికి రావాలని మంత్రి సీతక్క ఆకాంక్షించారు.

## చెత్తబుట్టల పంపిణీ



**మేడ్చల్, అక్టోబర్ 15 (నిఘా న్యూస్):** గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ 9వ వార్డు కండ్లకోయ లో చైర్ పర్సన్ మద్దుల లక్ష్మి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో చెత్తబుట్టల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్ సముద్రాల హంస కృష్ణ గౌడ్ మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగా ఉండడంతో పాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల హానికారక రోగాల బారిన పడకుండా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చునని, ఆసుపత్రులకు వెచ్చించే భారం తప్పుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ దామన్న గారి ప్రభాకర్, నాయకులు మద్దుల శ్రీనివాస్ రెడ్డి,సముద్రాల కృష్ణ గౌడ్, శ్రీనివాస్, అర్జున్ బాబు రాజు, రవి, తదితరులు పాల్గొన్నారు.

## శనగ సాగుపై అవగాహన



**అడ్డగూడూరు, అక్టోబర్ 15 (నిఘా న్యూస్):** అడ్డగూడూరు రైతు వేదికలో శనగ పంట లో సాగు మెలకువలపై జరిగిన అవగాహన కార్యక్రమం, రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని రైతులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు ఏడిఏ పద్మావతి, ఏవో, పాండు రంగా చారి, ఏ ఈ ఓ లు దయాకర్,నవనీత అక్షర రైతులు పాల్గొన్నారు.

## శివాలయం పునర్నిర్మాణం పై సమీక్ష



**వలిగొండ, అక్టోబర్ 15 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం అరూరు గ్రామంలో శివాలయం పునర నిర్మాణము గురించి మాజీ ఎంపీపీ చిట్టిడి జనార్దన్ రెడ్డి మేస్త్రీలతో చర్చించి త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకుడు బండారు నరసింహారెడ్డి, వలిగొండ మండలం ఓబిసి సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి, సింగిల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి, జిల్లా కాంగ్రెస్ నాయకులు బండి రవికుమార్, మాజీ సర్పంచ్ చెమ్మయ్య, ఓరుగంటి స్వామి, రామచంద్రం, పోలేపాక నరసింహ, సుక్క రామచంద్రం, బోగారం యాదయ్య, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బఫర్ జోన్ లో టవర్ నిర్మాణం

### అక్రమ టవర్ ను కూల్చివేయాలన్న కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్



**సిరిసిల్ల, అక్టోబర్ 15 (నిఘా న్యూస్):** సిరిసిల్ల పట్టణం సంజీవనగర్ లో కొత్తచెరువు బఫర్ జోన్ లో సర్వే నంబర్ 14 78లో సుమిత్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ పేరు మీద కొత్తచెరువు బఫర్ జోన్లో అక్రమ టవర్ నిర్మించారు. అట్టి టవర్ అక్రమ నిర్మాణంపై చుట్టుపక్కల ప్రజలు మున్సిపల్ కమిషనర్, కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరిగింది. దీని విషయంలో విచారణ జరిపిన మున్సిపల్ కమిషనర్ టవర్ ను బఫర్ జోన్ లో నిర్మించడం జరిగిందని విచారణలో తేలినట్లు వారి పర్మిషన్ రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇట్టి నిర్మాణాన్ని 15 రోజుల్లో తొలగించాలని ఆర్డర్ ఇవ్వడం జరిగింది కానీ 20 రోజులు గడిచిన ఇంకా ఈ నిర్మాణాన్ని తొలగించక పోవడానికి వెనుక ఆంతర్యం ఏమిటనిస్థానిక ప్రజలు మళ్ళీ కలెక్టర్ ను ఆశ్రయించారు.

## ప్రొద్దుటూరులో మాస్టర్ ప్లాన్ అమలు చేయాలి



**ప్రొద్దుటూరు, అక్టోబర్ 15 (నిఘా న్యూస్):** పట్టణంలో మాస్టర్ ప్లాన్ అమలు చేసేలా కృషి చేయాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి సూచించారు. మంగళవారం టౌన్ ప్లానింగ్ విభాగంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ గా బదిలీపై వచ్చిన నాగరాజు స్థానిక నెహ్రూరోడ్డులోని తెలుగుదేశంపార్టీ కార్యాలయానికి వచ్చి ఎమ్మెల్యేని మర్యాదపూ ర్వకంగా కలిశారు. అనంతరం పట్టణంలో అక్రమ కట్టడాలు మాస్టర్ ప్లాన్ ప్రణాళికను అమలుచేస్తే ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయని వాటిమీద ప్రత్యేక దృష్టిని పెట్టాలని ఏసిపి అధికారికి ఎమ్మెల్యే తెలిపారు.

# హిరమండలంలో.. పల్లె పండుగ పనులకు శంకుస్థాపనలు

**శ్రీకాకుళం, అక్టోబరు 15 (నిఘా న్యూస్):** పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం హిరమండలంలో పలు గ్రామాలకు సిమెంట్ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే మామిడి గోవిందరావు శంకుస్థాపనలు చేశారు. హిరమండలం మండలానికి ఎంజిఎన్ఆర్ ఈజిఎస్ 51 పనులకు పంచాయతీ రాజ్ శాఖ ద్వారా 306.90 లక్షల రూపాయలు, ఆర్.డబల్యూ. ఎస్ ద్వారా 31 పనులకు నిధులు 111.98 లక్షల రూపాయిలు విడుదల చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఐదేళ్ళ పాటు వైసీపీ విధ్వంస పాలన కొనసాగిన తరువాత,మళ్ళీ మన పల్లెలు అభివృద్ధి బాట పడుతున్నాయి. పల్లెలే దేశానికి పట్టుకొమ్మలని, పల్లెల అభివృద్దే దేశ అభివృద్ధి ఎమ్మెల్యే ఎంజీఆర్ అన్నారు. పింద్రువాడ గ్రామంలో శివాలయం ప్రాంగణంలో మంచినీటి బోరును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామాల్లో మౌలిక సదుపాయాలు పెద్దఎత్తున కల్పించేందుకు మునుపెన్నడూ జరగని విధంగా గ్రామ పంచాయతీల



అభివృద్ధికి వారం రోజులపాటు నిర్వహించనున్న పల్లె పండుగ వారోత్సవాలను పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు రెండవ రోజు హిరమండల మండలంలోని చవితి సీది, పింద్రువాడ కాలనీ, పింద్రువాడ, మహాలక్ష్మిపురం, నీలదేవిపురం, అంబావిల్లి, కిట్టాలపాడు,భగీరథపురం, గ్రామలలో బిటిరోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే ఎంజీఆర్ శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజక వర్గంలో సిసిరోడ్లు,బిటి రోడ్లు, నీటి సంరక్షణ ట్రెంచులు,గోకులాలను పెద్దఎత్తున అన్నిగ్రామాల్లో నిర్మించడం జరుగుతుందన్నారు. ఎంజిఎన్ఆర్ఈజి ఎస్నిధులతో నియోజకవర్గంలో పెద్దఎత్తున అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందని తెలిపారు. మంచి కార్యక్రమాన్ని రూపు దిద్దిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ధన్యవాదాలు తెలిపారు.వారి అడుగుజాడల్లో వారు రూపకల్పన చేసిన పల్లెపండుగ ద్వారా పెద్ద ఎత్తున అభివృద్ధి పనులకు నేడు రాష్ట్రంలో శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు.

# ఎమ్మెల్యేపై సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు



### పోలీసులకు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులు

**పెబ్బేరు, అక్టోబర్ 15 (నిఘా న్యూస్):** సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేసిన బీఆర్ఎస్ నాయకులపై చర్యలు తీసుకోవాలని పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు మంగళవారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెబ్బేరు సంత స్థలం విషయంలో పూజారులకు,ప్రభుత్వ అధికారులు ఎమ్మెల్యేపై హై కోర్ట్ వెలువరించిన కాపీని ఆధారం చేసుకొని, అందులో వున్న విషయాన్ని వక్రీకరించి పెబ్బేరు సంత స్థలం పూజారులకే దక్కే విదంగా వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి , అధికారులు లిఖిత పూర్వకంగా హైకోర్టుకు రాసి ఇచ్చారాని ఎలాంటి ఆధారాలు లేకుండా పెబ్బేరు మండలం బీఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేయడం తగదని, తప్పుడు పనులు చేసి తప్పుడు ప్రచారాలు చేయడం తగదని, పెబ్బేరు మండల బీఆర్ఎస్ నాయకులపై తగు చర్యలు తీసుకోవాలని పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్,దయాకర్ రెడ్డి, యుగెందర్ రెడ్డి,గంధం రాజశేఖర్, గంధం రంజిత్ కుమార్,మాజీ సర్పంచులు వెంకటేష్ సాగర్,మేకల రవికుమార్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు రామన్ గౌడ్,మోతె రాములు, నాయకులు వడ్డే అంజి,శివ సాయి తదితరులు పాల్గొన్నారు.

# పాకశాస్త్ర కళకు లింగ భేదం లేదు





### మాస్టర్ చెఫ్ పోటీలలో స్పష్టీకరించిన నిపుణులు

**పటాన్ చెరు, అక్టోబర్ 15 (నిఘా న్యూస్):** పాకశాస్త్ర కళకు లింగ భేదం లేదని, వంట చేయడం ఒక నైపుణ్యమని, స్త్రీ-పురుష భేదం లేకుండా ప్రతి ఒక్కరికీ అది అవసరమేనని వక్తలు స్పష్టీకరించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్-లోని కుకింగ్ క్లబ్ ఆధ్వర్యంలో 'మాస్టర్ చెఫ్' పోటీలను ఆద్యంతం ఉత్సాహభరితంగా నిర్వహించారు. గీతం ఆతిథ్య విభాగం సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమం, పాకశాస్త్ర కళల గురించి అవగాహన పెంచడానికి, లింగ భేదం లేకుండా అందరూ వంటను ఒక నైపుణ్యంగా అలవరచుకోవడానికి ఉద్దేశించారు. విద్యార్థులలో నిబిడీకృతంగా ఉన్న సృజనాత్మకత, సమష్టి కృషి, పాకశాస్త్ర నైపుణ్యాలను వెలికితీయడానికి ఈ పోటీ ఒక వేదికగా తోడ్పడింది. గీతం పాకశాస్త్ర నిపుణుల మార్గదర్శనంలో, ఈ పోటీలలో పాల్గొన్న వారు కేవలం వంటకాల రుచిపై మాత్రమే కాకుండా, వారిలోని సృజనాత్మకత, పోషకాహార పరిజ్ఞానాలను కూడా ప్రదర్శించారు. గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ప్రధాన చెఫ్, ఆతిథ్య విభాగం సిబ్బంది తదితరులు ఉల్లాసభరితమైన, ఆకర్షణీయమైన వాతావరణాన్ని పెంపొందించే కార్యక్రమంలో చురుకుగా పాల్గొనేలా విద్యార్థులను ప్రోత్సహించారు.

# ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన యోధుడు



### ఘనంగా ప్రొపెసర్ సాయి బాబాకు నివాళులు



**శ్రీకాకుళం, అక్టోబరు 15 (నిఘా న్యూస్):** అమరుడు జి ఎన్ సాయిబాబా సంతాప సభ శ్రీకాకుళం జిల్లా బొడ్డపాడులో అమరవీరుల స్మారక హాలులో ప్రజాసంఘాల నాయకత్వంలో జరిగింది. ప్రొఫెసర్ ఫిజియన్ సాయిబాబా విద్యార్థి దశ నుండి శాస్త్రీయ విద్య కోసం విద్యార్థి ఉద్యమాలలో పాల్గొన్నారు. దేశ మూల వాసులైన ఆదివాసీల కోసం శ్రామిక వర్గ ప్రజల కోసం,వాళ్ళ హక్కుల కోసం గొంతు విప్పి మాట్లాడిన గొప్ప మేధావి సాయిబాబా. అంతర్జాతీయంగా హక్కుల ఉల్లంఘనపై అంతర్జాతీయ వేదిక ఏర్పాటుకు కృషి చేసిన మానవ హక్కులనేత, రాజధాని కేంద్రంగా దేశంలో పౌర ప్రజాస్వామిక వాదులను బుద్ధి జీవులను మేధావులను అణగారిన ప్రజలను అందరిని కలుపుకొని అఖిలభారత స్థాయిలో ప్రజా ఫ్రంట్ ఏర్పాట్లు ఆయన కృషి అద్భుతమైనది అన్నారు. అక్కడి నుంచి మొదలైన ఆయన జీవితం దేశములో అనేక పోరాటాలతో మనమేకమే ప్రయాణం చేసిన వ్యక్తి మన సాయిబాబా. ముఖ్యంగా మధ్యభాగంలో ఆదివాసీలపై జరుగుతున్న మారణకాండకు వ్యతిరేకంగా ఆపరేషన్ గ్రీన్ హార్ట్ కి వ్యతిరేకంగా ఆదివాసీల హక్కులకై మాట్లాడిన మానవ హక్కుల నేత, సుదీర్ఘంగా 10 ఎండ్ల కాలం ఆయన విడుదల కోసం దేశ అంతర్జాతీయంగా మానవతా వాదులు ఆయన పక్షాన నిలబడి గొంతు విప్పారు.చివరకు ఐక్యరాజ్యసమితి, ఆయనను విడుదల చేయాలని డిమాండ్ చేసింది. అయినా రాజ్యము కనికరించలేదు, రాజ్యం ఎన్ని కుట్రలు చేసినా తను నమ్ముకున్న భావజాలాలని ఏ క్షణము వదిలిపెట్టలేదు. అట్లాంటి గొప్ప మేధావి మన సాయి బాబా.ఈ సమావేశానికి పౌర హక్కుల సంఘం అధ్యక్షులు పత్తిరి దానేష్ అధ్యక్షత వహించారు. సమావేశంలో దేశభక్తి ప్రజాతంత్ర ఉద్యమం రాష్ట్ర నాయకులు వీరాస్వామి తోపాటు ఆ సంఘ సభ్యులు పాల్గొన్నారు. వీరితోపాటు బాలకృష్ణ,పిఓడబ్ల్యు నాయకులు కుసుమ, పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు వినోద్,నాయకులు ఇఫ్టు నాయకులు వీరస్వామి, సిపిఐ ఎంఎల్లే లిబరేషన్ నాయకులు మల్లేశ్వరరావు, రామారావు సిపిఐ ఎంఎల్ లింపియావో నాయకులు దున్న గోవిందు, ఏమన్నా డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర బాధ్యులు ధర్మారావు మాస్టారు, కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా బాధ్యులు ప్రభాకర్ తదితరులు ప్రసంగించారు.

## యువతకు మార్గదర్శకుడు అబ్దుల్ కలాం

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు, అక్టోబర్ 15 (నిఘా న్యూస్):** దివంగత రాష్ట్రపతి, మిస్సైల్ మ్యాన్ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం దేశానికి ఆదర్శప్రాయుడని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా పటాన్ చెరు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో గల ఆయన కాంస్య విగ్రహానికి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పూలమాల వేసి వినమ్ర నివాళులు అర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. అత్యంత నిరుపేద కుటుంబం నుండి జీవితాన్ని ప్రారంభించి దేశానికి రాష్ట్రపతి అయ్యారని గుర్తు చేశారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ అశోక్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, వెంకటేష్, అజ్మత్, రుద్రారం శంకర్, రాజు, ఇమ్రాన్, కొండల్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వేలంపాటలో అమ్మవారి చీరకు 66 వేలు

### అరూర్ గ్రామంలో ఘనంగా దుర్గాదేవి శోభాయాత్ర



**వలిగొండ, అక్టోబర్ 15 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూర్ గ్రామంలో దుర్గా దేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దేవి శరన్న నవరాత్రో త్సవాలు భాగంగా నవరాత్రులు పూజలు అందుకున్న అమ్మవారి చీర వేలంపాట 66 వేల రూపాయలకు ముక్కామల వెంకటేష్ దక్కించు కున్నారు. రూపాయల దండను 26 వేల రూపాయలకు ఆకుల సంతోష్ దక్కించుకున్నారు. అదేవిధంగా ఆభరణాలను ఆవుల సత్యనారాయణ 11 రూపాయలకు దక్కించుకున్నారు. విగ్రహ దాత జక్కుల నరసింహ యాదవ్, ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు..

## ఉప్పల్ సబ్ రిజిస్ట్రార్ గా ఎం.భాస్కర్

### ఉప్పల్ సబ్ రిజిస్ట్రార్ బదిలీపట్ల సర్వత్రా హర్షం




**ఉప్పల్, అక్టోబర్ 15 (నిఘా న్యూస్):** ఉప్పల్ సబ్ రిజిస్టర్ గా పనిచేస్తున్న సతీష్ మేడ్చల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో ఖమ్మం జిల్లా సత్తుపల్లి చెందిన సబ్ రిజిస్ట్రార్ ఎం భాస్కర్ ఉప్పల్ కు బదిలీ అయ్యారు. సతీష్ బదిలీ కావడం పట్ల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సిబ్బంది, ఉద్యోగులు, డాక్యుమెంట్ రైటర్లు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సబ్ రిజిస్టర్ కార్యాలయానికి వచ్చే వినియోదారులకు సైతం సతీష్ సరైన సమాధానం చెప్పేవారు కాదని ఆరోపణలు ఉన్నాయి. కార్యాలయంలో పనిచేసే సిబ్బంది గానీ డాక్యుమెంట్ ట్రైలర్ రైటర్ల గాని వినియోగదారుల గాని తన ఫోన్ నెంబరు ఇవ్వక పోవడం పట్ల సర్వత్రా నిరసన వ్యక్తం చేసిన సందర్భాలు చాలా ఉన్నాయి.

నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జాజాపూర్ గ్రామంలో మనోహర్ అనే వ్యక్తికి చెందిన కిరాణా షాపులో అక్రమంగా ప్రభుత్వ నిషేధిత అంబర్ జర్ధా, గుట్కా ప్యాకెట్లు నిల్వ ఉంచి ప్రజలకు అమ్ముతున్నందున పక్కా సమాచారంతో టాస్క్ ఫోర్స్, రూరల్ పోలీసులు దాడులు నిర్వహించి 5,370 రూపాయల విలువ గల గుట్కా ప్యాకెట్లను పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తరలించి మనోహర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ రాముడు తెలిపారు.



*-నారాయణపేట, అక్టోబర్ 15 (నిఘా న్యూస్):*

# భావితరాలకు మార్గదర్శకుడు అబ్దుల్ కలాం

## వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి



**పెబ్బేరు, అక్టోబర్ 15 (నిఘా న్యూస్):** భారతజాతి గర్వించదగ్గ గొప్ప మేధావి, క్షిపణి పితామహుడు, భావితరాలకు మార్గదర్శి, భారతరత్న ఏపీజే అబ్దుల్‌కలాం స్ఫూర్తి దేశానికే ఆదర్శమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. అబ్దుల్ కలాం జయంతి వేడుకలను పురస్కరించుకుని మంగళవారం ఎమ్మెల్యే కార్యాలయంలో భారతరత్న మాజీ రాష్ట్రపతి ఏపిజె అబ్దుల్ కలాం జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్రంలో ఒక నిరుపేద కుటుంబంలో జన్మించిన అబ్దుల్‌కలాం భారత అణురంగంలో అత్యున్నతస్థాయికి చేరి అనేక సేవలు అందించిన గొప్ప శాస్త్రవేత్త అని అన్నారు. అలాగే ఆయన రాష్ట్రపతిగా దేశానికి సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ తైలం శంకర్ ప్రసాద్,మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్,వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్,వైస్ చైర్మన్ పాకనటి కృష్ణయ్య,వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్,వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త కాకుల సతీష్, మున్సిపల్ కౌన్సిలర్లు బి.వెంకటేశ్వర్లు,చీర్ల సత్యం సాగర్,లక్ష్మీ రవి యాదవ్,సుమిత్ర యాదగిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల్ పేట ఇంచార్జ్ సత్య శీలారెడ్డి, మాజీ ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షుడు గంధం రాజశేఖర్, రామిరెడ్డి, వనపర్తి మండల అధ్యక్షులు రవి, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ తిరుపతయ్య యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ అంబటి రమేష్, చుక్క రాజు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శనీయుడు భారతరత్న అబ్దుల్ కలాం



**అబ్దుల్లాపూర్ మెట్, అక్టోబర్ 15 (నిఘా న్యూస్):** భారత రత్న, శాస్త్రవేత్త, దివంగత మాజీ రాష్ట్రపతి డాక్టర్. అబ్దుల్ కలాం జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని భారత జాతి గర్వించదగిన వ్యక్తిత్వం అని కర్పూరి ఠాకూర్ సామాజిక సేవ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు అశ్విని ఆంజనేయులు అన్నారు. మంగళవారం ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకుని పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధిలోని చిల్డ్రన్ ఆఫ్ డెక్కన్ ఫౌండేషన్ ఆశ్రమంలో కలాం చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ భారతజాతి గర్వించదగ్గ విలక్షణ వ్యక్తిత్వం నిరాడంబరమైన జీవనం కలిగిన మరపురాని మహా మనిషి అబ్దుల్ కలాం అని ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతరం ఆశ్రమంలో ఉండే చిన్నారులకు ఉచిత హెయిర్ కటింగ్ చేసి భక్తి భావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో చిల్డ్రెన్ ఆఫ్ డెక్కన్ ఫౌండేషన్ ఫౌండర్ ఎన్. మల్కన , వినయ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# బొడ్రాయి ఉత్సవాల్లో కుంకుమార్చన



**వరంగల్, అక్టోబర్ 15 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలోని ఫోర్ట్ రోడ్లో గల ఏకశిలానగర్ లో జరుగుతున్న బొడ్రాయి ప్రతిష్టాపన సందర్భంగా సోమవారం రాత్రి ఎనిమిది గంటల నుండి అర్ధరాత్రి రెండు గంటల వరకు బొడ్రాయి గ్రామ దేవతలకు జలాభిషేకం జరిగినది. ఏకశిలానగర్ ప్రాంతం అంతా బొడ్రాయి ప్రతిష్టాపన సందడి ఓం జెండాలు కొబ్బరి మట్టలతో మామిడి తోరణాలతో బంతి పూలతో వాడలల్లో అలంకరణ చేసుకొని పండుగ వాతావరణం నెలకొంది. ఎటు చూసినా ఎటు వెళ్లిన ఏ షాపుకెళ్లిన ఏ వీధిలో కెళ్ళిన చిన్ననాటి స్నేహితులు బంధువులు అందరూ ఈ సందర్భంగా కలుసుకొని చిన్ననాటి జ్ఞాపకాలు బొడ్రాయి ప్రతిష్టాపన సందర్భంగా విదేశాల నుండి వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసి బొడ్రాయి గ్రామ దేవతలకు జలాభిషేక కార్యక్రమంలో కుటుంబ సభ్యులు అందరూ కలిసి రాగి బిందెలో నీళ్లను తీసుకొని అక్క చెల్లెల్లు కుటుంబ సభ్యులు అందరూ కలిసి బొడ్రాయి గ్రామ దేవత భూలక్ష్మి మహాలక్ష్మి ప్రతిష్టా వరకు జై భూలక్ష్మి జై మహాలక్ష్మి అంటూ ఆడపడుచులు వీధుల నుండి నినాదాలు చేస్తూ వెళ్లి జలాభిషేకం చేస్తూ నగర ప్రజలు గ్రామ ప్రజలు కుటుంబ సభ్యులు అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని మొక్కుతూ జలాభిషేకం చేశారు. మంగళవారం కుంకుమార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. కుంకుమార్చన పూజా విధానం వెలిదే ప్రదీప్ శర్మ ఆధ్వర్యంలో వేద మంత్రాలతో అత్యంత వైభవంగా కుంకుమార్చన కార్యక్రమం జరిపారు. ఈ పూజలో ఏకశిల నగర్ మహిళలు భారీ సంఖ్యలో హాజరై ప్రజలు అందరూ బాగుండాలని ఆడపడుచులు అందరూ అమ్మవారిని వేడుకున్నారు. సాయంత్రం గ్రామ దేవతల విగ్రహాలపై నవధాన్యాలు ఇంటి నుండి ఆడపడుచులు పట్టుకొని విగ్రహాల దగ్గరికి వచ్చి సమస్త ప్రజలను చల్లంగా చూడు తల్లి అంటూ నవ ధాన్యాలు వేశారు. ఈ కార్యక్రమంలో ఏకశిలా నగర్ బొడ్రాయి, పోచమ్మ, మైసమ్మ, దేవాలయాల అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్యంపై శ్రద్ధ వహించండి






**బత్తల వల్లం, అక్టోబర్ 15 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం బత్తలవల్లం పంచాయతీలో పారిశుధ్యాన్ని ప్రతిష్ట చేసి పంచాయతీ ప్రజానీకానికి మంచి ఆరోగ్యం కల్పించాలని సత్యవేడు నియోజకవర్గం వైసిపి ప్రచార కార్యదర్శి ఓడూరు ఉజ్వలరెడ్డి బత్తులవల్లం పంచాయతీకి ప్రభుత్వ సాధారణ బదిలీల్లో భాగంగా నూతనంగా పంచాయితీ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన ఇందిరకు విన్నవించారు. పంచాయతీకి కొత్తగా వచ్చిన గ్రామ కార్యదర్శి ఇందిరను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం పంచాయతీ స్థితిగతులపై చర్చించి రానున్న వర్షాకాలంలో కాలానుగుణంగా వచ్చే వ్యాధులను, విష జ్వరాలను అరికట్టేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు అలాగే గ్రామాల్లో, వాటర్ ట్యాంకులు, మురికినీటి కాలువలు, పాడుబడిన బావులు, విద్యార్థుల దృష్టిలో ఉంచుకుని పాఠశాల ఆవరణలో పరిశుభ్రత, అలాగే ఇళ్ళ పరిసరాల్లో ఏ విధంగా శుభ్రంగా ఉంచుకోవాలో ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ప్రజలందరూ కాలానుగుణ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు స్థానిక వైద్యాధికారులు, సంబందిత అధికారుల సూచనలు సలహాలు తప్పకుండా పాటించి పంచాయతీ ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండేలా చూడాలని ఆయన కోరారు.

## 32వ డివిజన్ లో ఉచిత వైద్య శిబిరం



**రంగసాయిపేట, అక్టోబర్ 15 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలోని 32 డివిజన్లో స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ ఆధ్వర్యంలో డివిజన్లోని వినాయక కాలనీలో మంగళవారం ఉచిత సంచార వైద్య శిబిరం మెడికేర్ జనరల్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఫాదర్ కొలంబ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ కి చెందిన వైద్య సిబ్బందితో ఫ్యామిలీ అడాప్షన్ బై దా మెడికోస్ ద్వారా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పల్లం పద్మ మాట్లాడుతూ వాతావరణ మార్పులు దృశ్యం వర్షాలు కురుస్తున్నందున కీటక జనిత వ్యాధులైన మలేరియా డెంగ్యూ విజృంభించే అవకాశం ఉన్నందున ప్రజలందరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని, ఇంటి చుట్టూ నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, దోమలు పుట్టకుండా, కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, కాలనీలోనీ ప్రజలందరూ వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోవాలని ఆరోగ్యంగా ఉండాలని వారి కోరారు. డివిజన్లోని అన్ని కాలనీలకు అన్ని వాడలకు నిర్వహించేలా బాధ్యత తీసుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో వినాయక కాలనీ ముఖ్య నాయకులు సౌరం శ్రీను, చేరాలు రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ అధికారులపై అసత్య ఆరోపణలు

## డిప్యూటీ తహశీల్దార్ మన్నె ప్రభుదాస్



**తూప్రాన్, అక్టోబర్ 15 (నిఘా న్యూస్):** తూప్రాన్ మున్సిపల్ పరిధి రావెల్లి శివారులోని సర్వే నెంబరు 438లో 2022లోనే పౌతి మార్పు జరిగిందని తూప్రాన్ డిప్యూటీ తాసిల్దార్ మన్నే ప్రభుదాస్ మీడియా సమావేశంలో మంగళవారం వివరణ ఇచ్చారు. ప్రస్తుతానికి మాకు దానికి ఎలాంటి సంబంధం లేదు కానీ దరఖాస్తుదారులు నిన్న మొన్న చూసుకున్నప్పుడు, మేం చేశామన్నట్టుగా రాశారు కానీ అది పూర్తిగా అవాస్తవము. అది 2022 లోనే వారి కుటుంబంతో సహ వచ్చి వారు పౌతి మార్పు చేసుకోవడం జరిగింది. మేము వచ్చి సంవత్సరం మాత్రమే అవుతుంది కాబట్టి దానికి మాకు సంబంధం లేదు. రావెల్లి శివారులో 346లో కానుకుంట ఉన్నది దాన్ని మార్చి వేరే సర్వే నంబర్లు ఉన్నట్టుగా అక్రమానికి పాల్పడ్డారని ఆరోపించారు. కానీ వాస్తవానికి కానుకుంట అనేది లింగారెడ్డిపేట అనే గ్రామంలో ఉంది అది మనోహరబాద్ మండలం అది 2017లో పంపినటువంటి ప్రిలీ మనది నోటిఫికేషన్లు అది తప్పుగా నమోదయి రావెల్లి అని వచ్చింది. వాస్తవానికి అది లింగారెడ్డిపేటకు సంబంధించింది దానికి సంబంధించిన రిఫ్రికేషన్ ప్రపోజల్ ఆల్రెడీ పంపించారు. దానికి గాని మాకు ఆ మార్పు చేర్పులో గాని సంబంధం లేదు. రావెల్లి శివారులో 28 ఎకరాలు 450 సర్వే నెంబర్లు 28 ఎకరాల చెరువు భూమిని 85 ఎకరాలుగా పెంచి నిబంధనలకు విరుద్ధంగా రికార్డు పెంచి మార్పు చేయడం జరిగిందని ఆరోపించారు. నేటి వరకు ఆన్లైన్లో ఉంది. దాన్ని ఎలాంటి పం జరగలేవు అది చెరువు పేరు మీదనే ఉంది. 445 సర్వే నెంబర్లు కాసా సీతా అధికార ప్రకారం 30 గుంటలు మాత్రమే రికార్డులో ఉండి దాని ఎకరాలు 17 గుంటలుగా చేశారని ఆరోపించారు. కానీ మొదటి నుంచి 5 ఎకరాల పదిహేను గుంటలు మాత్రమే ఉంది ఆర్ఎస్సార్ రిపోర్ట్ ప్రకారం ఐదు ఎకరాల పదివేల గుంటలకు ప్రస్తుతానికి ధరణిలో 5 ఎకరాల 17 గుంటల భూమిగా ఉన్నది. వీటితో పాటు సర్వే నెంబరు 20 ఎకరాలు, 15 మంది ఇందులో 8 దగ్గర భూమి ఉండగా ఇందులో 0.11 గెట్స్ గానే ఉంది అని తెల్పడం జరిగింది. మాపై చేసిన నిరాధార ఆరోపణలు సరైనవి కావని మీడియా సమావేశంలో డిప్యూటీ ఎమ్మార్వో తెలిపారు.

## ఉద్యోగాలకు ఎంపికైన.. విద్యార్థులకు నియామక ఉత్తర్వులు



**ప్రొద్దుటూరు, అక్టోబర్ 15 (నిఘా న్యూస్):** స్థానిక సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో సెప్టెంబర్ 19న జరిగిన ప్రాంగణ ఎంపికలలో కళాశాల విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి తెలిపారు. బెంగళూరుకు చెందిన గ్లోబల్ క్విస్ట్ టెక్నాలజీస్ వారు బిటెక్ ఫైనలియర్ అన్ని బ్రాంచులకు ఫ్రీ ట్రైనింగ్ కమ్ ఇంటర్న్ షిప్ పోస్టులకు ఆన్లైన్ లో నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో ఈఈఈ లో నిఖిత, రేణుక, సిఎస్ఈ లో నఫీషా, వెంకట మాధవ్, ఈసిఈ నందు నాగవైష్ణవి గురువారం ఆఫర్ లెటర్ అందించారని వివరించారు. మూడు నెలల శిక్షణ అనంతరం 3 నుండి 4 లక్షల వార్షిక వేతనం అందిస్తారని తెలిపారు. విద్యార్థులను టిపిఓ సునీల్, ఛైర్మన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీర కళ్యాణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర రెడ్డి, హెచ్ఓడిలు అభినందించారు.

## సీసీ కెమెరాల కోసం..

# నిధుల సేకరణపై శ్వేతపత్రం విడుదల చేయండి

## షాద్ నగర్ పోలీసులకు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి విజ్ఞప్తి



**షాద్ నగర్, అక్టోబర్ 15 (నిఘా న్యూస్):** పట్టణంలో ప్రజలకు ఆర్థిక భద్రత కరువైందని, కేవలం సీసీ కెమెరాలు పనిచేయకపోతే దొంగతనాలను పసిగట్టడంలో పోలీసులు విఫలం చెందుతున్నారని షాద్ నగర్ బిజెపి నేత రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో జరుగుతున్న చోరీలపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తరచూ చిన్న చిన్న దొంగతనాలతో పాటు బైక్ చోరీలు, సెల్ ఫోన్ దొంగతనాలు, పిక్ పాకెట్ నేరాలు అధికమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో షాద్ నగర్ బస్టాండ్ లో వరుస చోరీలు జరిగినట్లు తన దృష్టికి వచ్చిందని ఎంతోమంది బాధితులు తమ గౌడ్ తనకు వెళ్ళబుచ్చారని పేర్కొన్నారు. ముఖ్యంగా సెల్ఫోన్ల చోరీలు అత్యధికంగా జరుగుతున్నాయని ఆర్టీసీ బస్టాండ్ ఇంకా రైల్వే స్టేషన్ తదితర ప్రదీప్ ప్రాంతాలలో జేబు దొంగతనాలు తదితర చోరీలు వెలుగు చూస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ వ్యవహారం పట్టణ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ పిడి నాయుడుతో మాట్లాడడం జరిగిందని పేర్కొన్నారు. జనం రద్ది ప్రాంతాలలో నిఘా నేత్రాలు పనిచేయడం లేదని చెప్పారని ఆయన పేర్కొన్నారు. అయితే వరుస చోరీలపై ఆయనను సంప్రదించగా వాటిని దర్యాప్తు చేస్తున్నామని చెప్పారని పేర్కొన్నారు. అయితే సీసీ కెమెరాలు పనిచేయకపోతే పోలీసు వ్యవస్థ ఉదాసీనతగా వ్యవహరించాల్సిన అవసరం లేదని ఆయన సూచించారు. నిహా కెమెరాలు పనిచేసిన పని చేయక పోయినా చోరీలను అరికట్టడానికి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సీసీ కెమెరాల నిర్వహణపై నిర్లక్ష్యం పట్టణంలో రద్దీగా ఉన్న ప్రాంతాలను ఇతర దుకాణ సముదాయాల వద్ద సీసీ కెమెరాలు పనిచేయకపోతే పోలీసులు దానిపై అప్రమత్తం చేసి వారితో సమావేశాలు నిర్వహించి వారిని చైతన్య పరచాల్సిన అవసరం ఉంటుందన్నారు. ముఖ్యంగా పబ్లిక్ ప్రాంతాలలో సిసి కెమెరాలు విఫలమైనప్పుడు కనీసం యజమానులను లేదా అధికారులను పిలిపించి వారికి కీలక సూచనలు జారీ చేయాల్సిన అవసరం ఉంటుందన్నారు. పట్టణంలో ఎక్కడెక్కడ పబ్లిక్ ప్లేసులో నిఘా నేత్రాలు పనిచేయడం లేదు వెంటనే పోలీసు శాఖ గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో ఎన్నో పరిశ్రమల యజమానులు స్థానిక పోలీసు అధికారులకు గతంలో లక్షలాది రూపాయలు ఇచ్చినట్లు తమ వద్ద సమాచారం ఉందని, మరి ఆ డబ్బులతో ఎక్కడెక్కడ సీసీ కెమెరాలు పెట్టారు శ్వేత పత్రం విడుదల చేయాలని కోరారు. గతంలో పనిచేసిన కొంతమంది అధికారులు సీసీ కెమెరాలు పేరిట "భారీ స్కాం"కు పాల్పడ్డారనే విమర్శలు బలంగా ఉన్నాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అనేక పరిశ్రమల నుండి లక్షలాది రూపాయలు తీసుకున్న గతంలో పోలీసు అధికారులు, అదేవిధంగా పౌరుల వద్ద ఇతర సంఘాల వద్ద చేసిన వసూళ్ల సంబంధించిన వ్యవహారంలో పారదర్శకత లోపించిందని పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బస్టాండ్ రైల్వే స్టేషన్ తదితర రద్దీ ప్రాంతాలలో ప్రత్యేక పోలీసు బలగాలను మోహరించాలని సూచించారు. ఇకపై పబ్లిక్ ప్లేసుల్లో పిక్ పాకెట్, సెల్ ఫోన్ల దొంగతనాలు బైక్ చోరీలు జరిగితే పోలీస్ స్టేషన్ ముందు బిజెపి ఆధ్వర్యంలో బైఠాయిస్తామని విష్ణువర్ధన్ రెడ్డి హెచ్చరించారు.

## గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయించండి

**దమ్మపేట, అక్టోబర్ 15 (నిఘా న్యూస్):** పశుసంవర్ధశాఖ ఆధ్వర్యంలో ఈనెల16 అనగా బుధవారం నుండి మండల వ్యాప్తంగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలను ముందుగా ఆయా గ్రామాల్లో సమాచారం అందించి ప్రతిగ్రామానికి వచ్చి పశువులకు పశుసంవర్ధక శాఖ సిబ్బంది టీకాలు వేయనున్నట్లు ప్రభుత్వ పశు వైద్య అధికారిని స్వప్న మీడియాకు ప్రకటన ఇచ్చారు. ఈ గాలికుంటు వ్యాధి కారణంగా పశువులు మేత మేయక పోవటం, పాలు దిగుబడి తగ్గటం,కుంటుతూ నడవటం,జరుగుతుందని కాబట్టి మండలంలోని గేదెలు,ఆవులు, దూడలు ఎడ్లను పెంచే రైతులు తప్పనిసరిగా ఈ గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను తప్పనిసరిగా పశువులకు వేపించాలని తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని ప్రతి పాడిరైతు ఉపయోగించుకోవాలని కోరారు.

## ఆరు గ్యారెంటీల పేరుతో మోసం చేసిన కాంగ్రెస్

### రైతు సంఘం మండల కార్యదర్శి గడ్డం సత్య నారాయణ



**అశ్వారావుపేట, అక్టోబర్ 15 (నిఘా న్యూస్):** ఆరు గ్యారెంటీలు పేరు చెప్పి ప్రజలను నిండా ముంచిది చేసింది గోరంత అయితే మొత్తం చేశామంటూ కొండంతగా కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటున్నారని అశ్వారావుపేట తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి గడ్డం సత్యనారాయణ ఎద్దేవా చేశారు. రైతు రుణమాఫీ 40 పర్సెంట్ కూడా అమలు చేయలేదని రెండు లక్షల రుణమాఫీ ఉన్నవారిపై వడ్డీ కట్టాలి అని చాలామంది అప్పులు తెచ్చుకొని బ్యాంకులలో వడ్డీ కట్టారు ఈరోజుకి వారికి రుణమాఫీ అవుతుందో లేదో అని రైతులు ఎదురుచూడడం సరిపోతుంది. దసరాకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి ఇప్పటికీ చేయలేదు మరలా డిసెంబర్, జనవరి అని కాలయాపన చేస్తున్నారని ప్రభుత్వం రుణమాఫీ చేసేలోపు రైతులు అప్పులు పాలవుతారని అన్నారు. 200 యూనిట్లు కూడా అరకొరకే చేసారని విమర్శలు చేసారు.

# వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

## ఏఈ శ్రీనివాసులు హెచ్చరిక



**విన్నమాల, అక్టోబర్ 15 (నిఘా న్యూస్):** సూళ్లూరుపేట నియోజకవర్గం నాయుడుపేట మండలం నందుగల విన్నమాల గ్రామ సచివాలయం పరిధిలో ఉండే పెరికిలింపాటి కండ్రిగ, కమ్మవారి పాలెం గ్రామాలలోని ప్రజలకు తేది 14వ తేదీ నుండి 17 వరకు భారీ నుండి అతిభారీ వర్షాలు ఈదురు గాలులు సంబవించే ప్రమాద హెచ్చరికలు. వాతావరణ శాఖ వారిచ్చిన సూచనలు మేరకు ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని, ఎలాంటి ప్రాణ హాని, ఆస్థి నష్టం వాటిల్లకుండా అప్రమత్తంగా ఉండాలని, తీవ్రమైన వర్షం వల్ల ఇబ్బందులు ఎదురైతే వెంటనే సమాచారం అందించేలా సచివాలయం సిబ్బంది నీ ఏర్పాటు చేశామని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్టు ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమం ఆళ్ల రాజగోపాల్ రెడ్డి, బల్లి ముత్యాలయ్య ల ఆధ్వర్యంలో,సైక్లోన్ స్పెషల్ ఆఫీసర్ హౌసింగ్ శ్రీనివాస రావు, పంచాయతీ సెక్రటరీ గోవిందయ్య, సచివాలయం సిబ్బంది పరమ శివయ్య, సాయి కుమార్, సందీప్, జ్యోతి, సాయి వాణిశ్రీ, చెంచు లక్ష్మి, మబ్జాన్ మెడికల్ సైబ్బంది పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు వృత్తి నైపుణ్య శిక్షణ

### ఔత్సాహిక నిరుద్యోగులకు సువర్ణావకాశం

### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**వేములవాడ, అక్టోబర్ 15 (నిఘా న్యూస్):** జిల్లాలో ఔత్సాహిక నిరుద్యోగ యువ కులకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత భోజనం, వసతితో మూడు నెలల పాటుగా సీసీటీవీ ఇన్స్టాలైజేషన్, సాఫ్ట్ స్కిల్స్, బేసిక్ కంప్యూటర్ పై ఉచిత శిక్షణ ఇచ్చి నైపుణ్యాలు పెంపొందించి హైదరాబాద్, కరీంనగర్, వరంగల్ వంటి నగరాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఔత్సాహిక నిరుద్యోగ యువకులకు పదవ తరగతి సర్టిఫికేట్ తో సంబంధిత పోలీస్ స్టేషన్ లో నుండి 18వ తేదీ సాయంత్రంలోగా పేరు నమోదు చేసుకోవాలని తెలిపారు.నిరుద్యోగ యువత ఈట్టి సువర్ణావకాశన్నీ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# చేతుల శుభ్రతతో వ్యాధులు దూరం

### మండల విద్యాశాఖ అధికారి సత్య నాగరాజు



**ఖాజీపేట, అక్టోబర్ 15 (నిఘా న్యూస్):** సార్డ్స్, గ్రామాలయ ఆధ్వర్యంలో "డేటాల్ బనేగా స్వస్త్ ఇండియా "ప్రాజెక్ట్ లో భాగంగా అంతర్జాతీయ చేతుల పరిశుభ్రతా దినోత్సవం (గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే) సందర్భంగా ఖాజీపేట బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను నందు విద్యార్థినులకు చేతుల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి 2 సత్య నాగరాజు మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి రోజూ చేతులను శుభ్రంగా కడుక్కోవడం వల్ల వ్యాధికారక క్రిములు తొలగిపోయి సంపూర్ణ ఆరోగ్యంతో ఉండొచ్చు అని, తినడానికి ముందు, బాత్‌రూమ్‌కు వెళ్లి వచ్చిన తర్వాత చేతులు శుభ్రం చేసుకోవడం ఎంతో మంచిదని విద్యార్థినులకు సూచించారు. అందులో భాగంగానే ప్రతి సంవత్సరం అక్టోబర్ 15 న అంతర్జాతీయ చేతుల పరిశుభ్రతా దినోత్సవం ( గ్లోబల్ హ్యాండ్ వాష్ డే)గా పాటిస్తున్నారన్నారు. చేతులు పరిశుభ్రత లేకపోవడం వల్ల ప్రతీ సంవత్సరం అతిసార, శ్వాస కోస సంబంధింత వ్యాధులతో పిల్లలు అధిక సంఖ్యలో మరణిస్తున్న నేపథ్యంలో 2008లో ఐక్యరాజ్య సమితి అక్టోబర్ 15న వరల్డ్ హ్యాండ్ వాష్‌డేగా ప్రకటించిందన్నారు. గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే సందర్భంగా నిర్వహించిన చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అతిథులు చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు సత్య సుజాతమ్మ, ఉమాదేవి, అంజనా దేవి,డి బి ఎస్ ఐ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ విష్ణు వర్ధన్, ఉపాధ్యాయురాలు అంజనా దేవి, వాలంటీర్ ఉపేంద్ర విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి పాలనలో పంచాయతీల అభివృద్ధికి కృషి



**ప్రొద్దుటూరు, అక్టోబర్ 15 (నిఘా న్యూస్):** కూటమి ప్రభుత్వ పాలనలో గ్రామ పంచాయతీల అభివృద్ధికి కృషి చేస్తామని మాజీ మండల అధ్యక్షులు నంద్యాల రాఘవరెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని కామనూరు గ్రామంలో ఉపాధి హామీ నిధులతో 16 లక్షల అంచనా వ్యయంతో పాఠశాల ప్రహరీ గోడ, సిసి రోడ్డు నిర్మాణం పనులకు ఆయన భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి మరియు పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ లు రాష్ట్రవ్యాప్తంగా పల్లె పండుగ వారోత్సవాలు నిర్వహించాలని నిర్ణయించారన్నారు. అందులో భాగంగా కామనూరు గ్రామంలో ఉపాధి హామీ పనుల వద్ద సుమారు 20 లక్షలకు పైగా నిధులు మంజూరు చేశారని తెలిపారు. వాటికి సంబంధించి ముందుగా పాఠశాల ప్రహరీ గోడ మరి సిమెంట్ రోడ్డు పనులకు భూమి పూజ చేశామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం గ్రామపంచాయతీలు బలోపేతం చేయాలన్న సంకల్పంతో ఉపాధి హామీ నిధులను గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం ఉపయోగిస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వం ఉపాధి హామీ నిధులను పంచాయతీల అభివృద్ధికి కాకుండా పక్కదారి పట్టించిందని విమర్శించారు. అంతేకాకుండా నక్కల దీన్నే గ్రామంలో 60 లక్షలతో ఉపాధి హామీ పనులను చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారులు పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్లు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## వాల్మీకి జయంతిని జయప్రదం చేయండి

### వాల్మీకి బోయ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు



**మర్రిపాడు, అక్టోబర్ 15 (నిఘా న్యూస్):** వాల్మీకి జయంతిని ప్రతి సంవత్సరం ఆశ్రిజ సొంత పూర్ణమీనాడు రాష్ట్ర పండుగగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది.ఈ సందర్భంగా వాల్మీకి బోయ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నల్లబోతుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వాల్మీకి మహర్షి రామాయణాన్ని 23 వేల శ్లోకాలతో ఏడు ఖండాలతో రామాయణాన్ని రచించడం జరిగిందని, మానవ జీవితాన్ని సంస్కరించగల మహాకవ్యం రామాయణం అమ్మానాన్నల అనురాగం పుత్రుల అభిమానం అన్నదమ్ముల అనుబంధం భార్యాభర్తల సంబంధం, గురుభక్తి, శిష్యుని భక్తి, స్నేహ ఫలం, ధర్మబలం వినయంతో ఒదగడం, వివేకంతో ఎదగడం ఇలా జీవిత పార్శ్వాలు ఎన్నింటినో ఈ రామాయణ రచనలో చూపించడం జరిగింది. ప్రపంచ సాహిత్యంలోనే ఆదికావ్యం రామాయణం వాల్మీకి మహర్షి రామాయణాన్ని రచించి ఆదికవిగా కీర్తి పొందుతాడు వాల్మీకి జయంతిని నెల్లూరు పట్టణము నందు కలెక్టర్ ఆఫీసు దగ్గర తిక్కన భవన్లో నిర్వహించడం జరుగుతుంది. కావున జిల్లాలోని రాజకీయ ప్రతినిధులు ప్రముఖులు వాల్మీకి బంధువులకు అన్ని కుల సంఘ నాయకులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా వాల్మీకి బోయ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నల్లబోతుల వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులు ఎం వెంకటేశ్వర్లు వెంకటరావు ప్రధాన కార్యదర్శి బిసి కోటయ్య శివరామయ్య వెంకటసుబ్బయ్య జిల్లా కమిటీ సభ్యులు జిల్లాలోని అన్ని మండలాల కమిటీ సభ్యులు ప్రార్థించడం జరిగి.

# తెలంగాణలో బీజేపీని బలోపేతం చేయడంమే లక్ష్యం

- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాదిస్తుంది
- బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్



**వరంగల్, అక్టోబర్ 15 (నిఘా న్యూస్):** వరంగల్ జిల్లా ఐనవోలు మండలం, పంథిని పర్వతగిరి మండల కేంద్రంలో 262వ బూత్ లో చింతానెక్కొండ 246వ బూత్ పరిధిలో తెలంగాణలో బీజేపీని బలోపేతం చేసే లక్ష్యంతో సాగుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గంట రవికుమార్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ దేశానికి ప్రధాన సేవకుడు. దేశంలోని నూట నలభై కోట్ల ప్రజలకు నేతృత్వం వహిస్తున్నారని, విధి నిర్వహణ కోసం పగలనక రాత్రనక ప్రధాని పని చేస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ మనందరికీ ఆదర్శం. పార్టీ బలోపేతం కోసం కృషి చేశారు. దేశ హితం కోసం పనిచేసే పార్టీ బీజేపీ అని కొనియాడారు. గతంలో అధికారంలో ఉన్న పార్టీని,ఇప్పుడు అధికారం లో ఉన్న పార్టీనీ చూస్తున్నామని, రాష్ట్ర అభివృద్దినీ కుంటుపడేలా చేస్తున్నారని, 2047 వరకు భారత్ అభివృద్ధి చెందిన దేశంగా చేయాలని లక్ష్యంతో ప్రధాని మోడీ పని చేస్తున్నారన్నారని జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్ అన్నారు. ఎందుకోసం తెలంగాణ కావాలని కోరుకున్నమో అది నెరవేరాలి అంటే బీజేపీ స్థానిక ఎన్నికలల్లో విజయం సాధించడం అవసరమన్నారు. ప్రధాన మంత్రి నిర్దేశించిన ప్రణాళికకు అనుగుణంగా దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన అన్నారు. స్కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల నిరాశతో ఉన్నందున ఉత్సహంగా బిజెపి పార్టీ సభ్యులు అవుతున్నారని పేర్కొన్నారు. ప్రతి పోలింగ్ బూత్‌లో సభ్యత్వ నమోదు లక్ష్యాలు వివరించి, పార్టీ శ్రేణులు ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మార్గనిర్దేశం చేశారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సభ్యత్వ నమోదు ప్రక్రియ ఎంతో దోహదపడుతోందని అన్నారు. ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి వెళ్లి అన్ని వర్గాల నుంచి సభ్యత్వాలు స్వీకరించాలని ఆదేశించారు. ప్రతి పోలింగ్ బూత్ లలో సభ్యత్వ నమోదు లక్ష్యాలను వివరించి, పార్టీ శ్రేణులు పెద్ద మొత్తంలో సభ్యత్వ నమోదు చేపట్టాలని అధిష్ఠానం నిర్ణయం తీసుకుందని మార్గనిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లాడి తిరుపతిరెడ్డి, రాష్ట్ర నాయకులు ముత్తిరెడ్డి కేశవరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఏకాంతం గౌడ్, బిజెపి నాయకులు కుడికాల శ్రీధర్, కన్నయ్య, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఎర్రగోళ్ల భరత్ వీర్, నియోజకవర్గ శక్తికేంద్ర ఇన్చార్జిలు, బూత్ అధ్యక్షులు, పలు మోర్చా నాయకులు, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# అసైన్డ్ భూములపై కన్నేసిన రియల్టర్లు

### అడ్డదారులు వెతుకుతూ భూములు కాజేసే ప్రయత్నం



**మధిర, అక్టోబర్ 15 (నిఘా న్యూస్):** ఎక్కడ చూసినా భూముల ధర ఎకరా కోట్ల రూపాయలలో పలుకుతుంది. గతంతో పోలిస్తే పెట్టుబడి దారులు ఇతర రంగాలను కాదని చాలావరకు భూముల కొనుగోళ్లపైనే దృష్టి సారిస్తున్నారు. కొందరు రియల్టర్లు, పెట్టుబడిదారులు తక్కువ ధరలకు భూములు కొని ఎక్కువ మొత్తంలో వ్యాపారం చేయాలనే కాంక్షతో అసైన్డ్ భూములపై కన్నేశారు. ఇవి కొనడానికి, అమ్మడానికి వీల్లేదని చట్టం చెప్తున్నా అడ్డదారులను వెతుకుతూ భూములు కాజేసే ప్రయత్నం చేస్తున్నారు. తాజాగా ఖమ్మం జిల్లా మధిర మున్సిపాలిటీ పరిధి మడుపల్లి రెవెన్యూలో భూములులేని నిరుపేదలకు సర్వే 458లో సుమారు 9 ఎకరాలు అసైన్‌మెంట్ పట్టాలిచ్చారు. వీరిలో 90శాతం మంది ఎస్సీ లబ్ధిదారులు కాగా. పదిశాతం ఇతర వర్గాలున్నారు. వీరిలో కొందరు ఈ భూములను సాగు చేసుకుంటుండగా మరిన్ని భూములు సాగుకు దూరంగా ఉన్నాయి.కాగా మార్కెట్లో భూముల ధరలు అమాంతంగా పెరగడంతో ఏదైతేనేం అనుకున్నారేమో గ్రామానికి చెందిన కొందరు బ్రోకర్లు మధిర పట్టణానికి చెందిన పెట్టుబడిదారును రంగంలోకి దించారు. లబ్ధిదారులతో మాట్లాడి ఈ భూములను అమ్మకానికి పెట్టారు.ఇప్పటికే కొన్ని ప్లాట్లు చేసి సొమ్ము చేసుకున్నారు. ఈ విషయంపై స్థానిక సిపిఐ మండల నాయకులు అన్నవరపు సత్యనారాయణ మధిర మున్సిపాలిటీ కమిషనర్ కి మంగళవారం కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రభుత్వం పేదలకు ఇచ్చిన అసైన్డ్ భూముల్ని అక్రమార్కులు పేదల వద్ద నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి సొమ్ము చేసుకుంటున్నారని దీనిపై తక్షణమే చర్యలు సత్యనారాయణ డిమాండ్ చేశారు.

## మహిళలు అభివృద్ధి చెందాలి: ఒంటేరు



**ప్రొద్దుటూరు, అక్టోబర్ 15 (నిఘా న్యూస్):** మహిళలు స్వంతంగా అభివృద్ధి చెందాలని సంస్కృతి స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి సూచించారు. మంగళవారం స్థానిక సూపర్ బజార్ లో సంస్కృతి స్వచ్ఛంద సంస్థ వారి ఉచిత మగ్గం, కుట్టు శిక్షణ కేంద్రం'లో సంస్థ కార్యదర్శి ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి చేతుల మీదుగా 200 చీరలను మహిళలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ మహిళలందరు సుశిక్షితులై స్వావలంబన దిశగా అడుగులు వేసినపుడే దేశం అభివృద్ధి పథంలో ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వికసిత ఫౌండేషన్ ఛైర్మన్ శూలం లక్ష్మిదేవి, ట్రైనర్స్ లక్ష్మిదేవి, దేవిక తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ బైరెడ్డి శబరి దంపతులకు ఆస్ట్రేలియాలో స్వాగతం



**నంద్యాల, అక్టోబర్ 15 (నిఘా న్యూస్):** ఈ నెల 17, 18, 19 తేదీలలో ఆస్ట్రేలియాలోని మెల్బోర్న్ విక్టోరియన్ పార్లమెంట్ సమావేశంలో పాల్గొనేందుకు వారి ఆహ్వానం మేరకు ఆస్ట్రేలియా చేరుకున్న నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి, ఆమె భర్త డాక్టర్ శివ చరణ్ రెడ్డి లకు ఆస్ట్రేలియా విమానాశ్రయంలో అపూర్వ స్వాగతం లభించింది. జై టీడీపీ ఆస్ట్రేలియా విభాగం ఆధ్వర్యంలో ఎంపీ బైరెడ్డి శబరి దంపతులకు ఆత్మీయ స్వాగతం పలికారు. ఆస్ట్రేలియాలో స్థిరపడ్డ మా తెలుగువాళ్ళను కలుసుకోవడం ఆనందంగా ఉందని, వారి ఆత్మీయ స్వాగతం మరువలేనిది అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, ఆమె భర్త డాక్టర్ శివ చరణ్ రెడ్డిలు అన్నారు.

# అమ్మ పేరుతో ఒక మొక్క నాటుదాం



**ప్రొద్దుటూరు, అక్టోబర్ 15 (నిఘా న్యూస్):** భారత భూమి కాలుష్య రహిత భూమి గా చేయాలన్నా డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సంకల్పంతో అయన జయంతిని పురస్కరించుకుని ప్రతి భారతీయుడు నడుంబిగించి మనకు జన్మనిచ్చిన అమ్మ పేరు తో ఒక మొక్కను నాటి పెంచాలని వాగ్దేవి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి సిద్దేశ్వర రావు తెలిపారు. నెహ్రూ యువ కేంద్ర కడప వారి సహకారంతో వికసిత ఫౌండేషన్ ప్రొద్దటూరు ఆధ్వర్యంలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా స్థానిక వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాలలో ఈ అద్భుత మహూన్నత కారక్రమాన్ని నిర్వహించామని వికసిత ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు శూలం లక్ష్మీదేవి తెలిపారు. ఈ సందర్భంగా సంస్కృతి స్వచ్ఛంద సంస్థ అధినేత ఒంటేరు శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ మొక్కలను నాటి పెంచడం బాధ్యతగా ప్రతి ఒక్క భారతీయుడు తీసుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ మహోన్నత కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పాల్గొన్న సంస్కృతి స్వచ్ఛంద సంస్థ అధినేత ఒంటేరు శ్రీనివాసులు రెడ్డి వాళ్ళ అమ్మ రవణమ్మ, రూరల్ సీఐ బాల మద్దిలేటి వారి అమ్మ ఆరోగ్యమ్మ , డాక్టర్ నరసింహా వారి అమ్మ వెంకట సుబ్బమ్మ ల పేరు మీద మొక్కలను నాటారు. అలాగే శూలం లక్ష్మీదేవి అమ్మ నారాయణమ్మ పేరు మీద, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి సిద్దేశ్వర రావు అమ్మ పేరు అనసూయమ్మ మీద, అలాగే ఎన్.ఎస్.ఎస్ ఆఫీసర్లు జి.రామాంజనేయ రెడ్డి, ఎం.శ్రీనివాసులు, అధ్యాపకులు, విద్యార్థులు, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు వారి అమ్మ పేరు మీద మొక్కలను నాటారు అని శూలం లక్ష్మీదేవి తెలిపారు.

# మహిళలు ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలి

### వైద్యాధికారిణి డాక్టర్.అవంతి



**కింగ్ కోటి, అక్టోబర్ 15 (నిఘా న్యూస్):** హడావిడిగా కొనసాగుతున్న జీవన ప్రయాణంలో మహిళలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని వైద్య ఆరోగ్య అధికారిణి డాక్టర్ అవంతి వెల్లడించారు. హడావిడి జీవితం కొనసాగుతున్న తరుణంలో, ఆరోగ్యం పై శ్రద్ధ వహించవలసిన ఆవశ్యకతను వివరించారు. కింగ్ కోటి క్లస్టర్ పరిధిలోని డి.బి.ఆర్ మిల్స్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ అవంతి ఆధ్వర్యంలో మహిళా ఆరోగ్య క్లినిక్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కింగ్ కోటి క్లస్టర్ సీనియర్ ప్రజా ఆరోగ్య అధికారి డాక్టర్ సాయి బాబా యాదవ్ తోడ్పాటుతో ఆసుపత్రికి అస్వస్థతకు గురై వచ్చిన ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని వివరించారు. మహిళా ఆరోగ్య క్లినిక్ ను 61 మంది మహిళలు సద్వినియోగం చేసుకున్నారని పేర్కొన్నారు. అందులో 15 మంది మహిళలకు అధిక రక్తపోటు ఉన్నట్లు, నిర్ధారణ అయిందని తెలిపారు. అదేవిధంగా 9 మంది మహిళలకు మధుమేహ వ్యాధి నిర్ధారణ అయినట్లు వ్యాధి నిర్ధారణ పరీక్షల ద్వారా గుర్తించడం జరిగిందని పేర్కొన్నారు. 6 మంది మహిళలకు హైపర్ థైరాయిడ్ ఉన్నట్లు గుర్తించడం జరిగిందని వెల్లడించారు. మిగతా మహిళలకు సర్వ సాధారణంగా వచ్చు జలుబు, జ్వరాలు సంక్రమించినట్లు అన్నారు. అందరికీ అవసరమగు, మాత్రలు, ఔషధాలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అయితే మహిళలు కుటుంబ పోషణను చూసుకుంటూ, తమ, తమ ఆరోగ్యం విషయంలో సైతం ప్రత్యేక శ్రద్ధ వహించాలని పునరుద్ఘాటించారు. మహిళలు ఆరోగ్య క్లినిక్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి.హెచ్.ఎన్ విజయలక్ష్మి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

# గ్రూప్-1 పరీక్ష ఏర్పాట్లపై సమీక్ష

### అధికారులకు దిశా నిర్దేశం చేసిన అదనపు కలెక్టర్ రాధికా గుప్తా





**మేడ్చల్ కలెక్టరేట్, అక్టోబర్ 15 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిర్వహిస్తున్న గ్రూప్ -1 సర్వీసెస్ మెయిన్స్ రాత పరీక్షలకు విధులు నిర్వహిస్తున్న సంబంధిత అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలని, పరీక్షలు ప్రశాంతంగా సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు రాధికా గుప్తా పలు ఆదేశాలు చేశారు. మంగళవారం మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ లో టిజిపిఎస్సి గ్రూప్-1 రాత పరీక్ష పై ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశానికి డిఆర్ఓ హరిప్రియతో పాటు కలెక్టర్ రాధికా గుప్తా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఛీఫ్ సూపరెండెంట్లు, ఫ్లైయింగ్ స్క్వాడ్స్,రూట్ ఆఫీసర్లు, డిపార్ట్ మెంట్ ఆఫీసర్లు, డిస్ట్రిక్ట్ ఆఫీసర్లు వారి వారికి కేటాయించిన విధులను సమయపాలన పాటిస్తూ, ఏలాంటి లోపాలు లేకుండా జాగ్రత్తగా నిర్వహించాలని అన్నారు. ప్రతి అంశము నియమ నిబంధనల ప్రకారం చేయాలని, మీకు కేటాయించినంత వరకు మాత్రమే మీరు మీ విధులను నిర్వహించాలని అదనపు కలెక్టరు సూచించారు. ఛీఫ్ సూపరింటెడెంట్లు పరీక్షా కేంద్రాలను పరిశీలించి అవసరమైన మౌళిక వసతులను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అందరితో సమన్వయం చేసుకుంటూ గ్రుప్-1 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలను సూచించారు. భద్రత పోలీసు శాఖ వారితో, నిరంతరాయ విద్యుత్తు, త్రాగునీరు సంబంధిత శాఖల అధికారులతో కో ఆర్డినేట్ చేసుకొని అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. సంబంధిత అధికారులు ముందుగానే మీకు కేటాయించిన పరీక్షా కేంద్రాలను పరిశీలించుకోవాలన్నారు. పరీక్షా సెంటర్లలోరూట్ మ్యాప్ లు, సైన్ బోర్డ్స్, సిట్టింగ్ అరేంజ్ మెంట్ వంటి వాటిని సరిగా ఉన్నాయో పరిశీలించాలి.ఈ పరీక్షలకు విధులు నిర్వహిస్తున్న అధికారులందరి మొబైల్ ఫోన్లను పరీక్షా కేంద్రాలలోనికి అనుమతించడం జరగదని స్పష్టం చేసారు. సంబంధిత అధికారులు వారి నిర్ణీత సమయంలోగా పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలన్నారు. అధికారులకు అందించే డైరీ ప్రకారం టైమ్ టు టైమ్ సరైన విధంగా విధులు నిర్వహించాలని ఈ సందర్భంగా అధికారులకు వారు దిశా నిర్దేశాలు చేశారు.



దసరా నవ రాత్రుల సందర్భంగా కాప్రా బంజారా గిరిజన బస్తి విట్టల్ నాయక్ ఆధ్వర్యంలో, ఉప్పల్ గాంధీ విగ్రహ వద్ద నవదుర్గ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేసినా అమ్మ వారిని దర్శించుకొని పరమేశ్వర్ రెడ్డి, కందికంటి అశోక్ గౌడ్ పూజలు నిర్వహించారు. అనంతరం నిమజ్జన ఊరేగింపులో పాల్గొన్నారు.

*–ఉప్పల్, అక్టోబర్ 15 (నిఘా న్యూస్):*

## కొండా సురేఖపై వరంగల్ ఎమ్మెల్యేల ఫిర్యాదు..?



**వరంగల్, అక్టోబర్ 15 (నిఘా న్యూస్):** కొండా సురేఖపై సొంత పార్టీ నేతల్లో అసమ్మతి నెలకొంది. ఆమెపై చర్యలు తీసుకోవాలని వరంగల్ పార్లమెంటు పరిధిలోని ఎమ్మెల్యేలు కాంగ్రెస్ వ్యవహారాల ఇన్ఛార్జ్ దీపాదాస్ మున్షీకి వినతి పత్రం అందజేశారు. అన్ని నియోజకవర్గాల్లో కొండా వర్గీయులు ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. ఇదే విషయమై రేపు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ను కలవనున్నారు.

## కేటీఆర్ పై కేసు నమోదు




**అదిలాబాద్, అక్టోబర్ 15 (నిఘా న్యూస్):** మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ పీఎస్లో కేసు నమోదైంది. మూసీ ప్రాజెక్టును రూ.1.5 లక్షల కోట్లతో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతోందని, అందులో రూ.25 వేల కోట్లు ఢిల్లీకి పంపుతుందని ఆయన ఇటీవల వ్యాఖ్యానించారు. దీనిపై కాంగ్రెస్ నేత ఆత్రం సుగుణ ఫిర్యాదుతో 352, 353(2), 356(2) చట్టాల కింద కేటీఆర్ పై పోలీసులు కేసు నమోదు చేశారు.

## అమ్మవారి మాల విరమణ



**కరీంనగర్, అక్టోబర్ 15 (నిఘా న్యూస్):** కరీంనగర్ పట్టణంలో శ్రీదేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పట్టణవాసులు జర్నలిస్ట్ జాతీయ అధ్యక్షులు చీకట్ల శ్రీనివాస్ అలియాస్ నిఘా శ్రీను తో పాటు పలువురు భక్తులు అమ్మవారి మాల విరమణ చేశారు. ఎంతో అంగరంగ వైభవంగా వివిధ వార్డుల్లో అమ్మవారి మండపాలు ఏర్పాటు చేసుకొని అమ్మవారిని ఎంతో భక్తిశ్రద్ధలతో పూజిస్తారు అందులో భాగంగా విశిష్టమైన దసరా నవరాత్రులలో చాలామంది ఎంతో భక్తితో అమ్మవారి మాలధారణ చేసుకుంటారు. ఎంతో నియమ నిష్టలతో తొమ్మిది రోజులు ఏకభుక్త భోజనం చేస్తూ పాలు పళ్ళు సేవిస్తూ కఠినమైన దీక్షను ప్రారంభిస్తారు. ప్రతిరోజు అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొంటూ అమ్మ వారి దీవెనలు పొందుతారు. దసరా పర్వదినాలు పురస్కరించుకొని చాలామంది అమ్మవారి భక్తులు దసరా పండుగ రోజు మాల విరమణ చేస్తారు. కొంతమంది భక్తులు దసరా తర్వాత రోజులలో మాల విరమణ చేస్తారు ఈ దసరా నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారి మాలధారణ చేయడం వాళ్లలో ఎంతో ఉత్సాహాన్ని నింపుతుందని అమ్మవారి భక్తులు అన్నారు.

# డీఎస్సీ అభ్యర్థులకు నియామక పత్రాలు

### జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**సంగారెడ్డి, సెప్టెంబర్ 15 (నిఘా న్యూస్):** ప్రభుత్వ పాఠశాలలో నాణ్యతతో కూడిన విద్యను అందించేందుకే రాష్ట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టిందని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. మంగళవారం జెడ్పీ సమావేశ మందిరం లో డిఎస్సీ 2024 నియామకంలో ఎంపికైయిన అభ్యర్థులకు నియామక పత్రాలు అందేశారు. ఈ సందర్భంగా అమే మాట్లాడుతూ ఈ కౌన్సిలింగ్ కార్యక్రమం ద్వారా 2024 డీఎస్సీ ఎంపిక ప్రక్రియ 1:1 నిష్పత్తిలో చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. ఎంపికైన అభ్యర్థులకు వివిధ పాఠశాలల్లో ఉద్యోగాలు కేటాయించడం జరిగిందని తెలిపారు. నియామకంలో ప్రత్యేకంగా ఎస్ ఏ స్కూల్ అసిస్టెంట్స్ తో అన్ని కేటగిరీలు, ఎల్పీ లాంగ్వేజ్ పండిట్స్, ఎస్జీటీ టీచర్స్, పి ఈ టీ అభ్యర్థులను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. విద్యాశాఖ అధికారులు కౌన్సిలింగ్ సమయంలో అభ్యర్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లను పరిశీలించారన్నారు. నియామక ప్రక్రియ పూర్తి స్థాయిలో పారదర్శకతతో, నిబంధనల ప్రకారం జరుగుతుందని పేర్కొన్నారు. ఎలాంటి సమస్యలు తలెత్తకుండా నియామకాలు జరిగేలా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వం



విద్యారంగం పురోభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత నిస్తుందా న్నారు.నాణ్యమైన ఉపాధ్యాయ నియామకాలు పూర్తిగా కౌన్సిలింగ్ ద్వారా పారదర్శకంగా నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ జానకి రెడ్డి, డి ఈ వో వేంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు హాజరయ్యారు.

# దశాబ్దాలుగా కబ్జాలో ఉన్నాం

- **ఖాళీ చేయాలంటూ ఓ విలేఖరి బెదిరింపులు**
- **కబ్జాలో ఉన్న కుటుంబ సభ్యులు ఆర్డీవోకు ఫిర్యాదు**



**తూప్రాన్, అక్టోబర్ 15 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని మన్నె ఇందిరమ్మ భర్త లక్ష్మీనారాయణ, మన్నె వెంకటమ్మ భర్త నర్సయ్య కుటుంబ సభ్యులమైన మేము రావెల్లి గ్రామ శివారులో గల సర్వే నంబరు 288లో ప్రభుత్వ భూమిలో గత 30 సంవత్సరాల నుండి కాస్తు కాబ్జాలో ఉంటూ వ్యవసాయం చేసుకుంటున్నాము. మా యొక్క పూర్వీకులు సైతం కాస్తు కబ్జాలో ఉండి పంటలు పండించినారు. అంతేకాకుండా మా పూర్వీకుల యొక్క సమాధుల సైతం ఇందులో ఉండడం విశేషం. ప్రస్తుతం మంగలి మన్నెమ్మ భర్త సత్తయ్య, వీరి కుమారులు ఈ భూమి మాని మాతో గొడవకు దిగుతున్నారు. అంతేకాకుండా వీరికి తూప్రాన్ లోని ప్రముఖ వార్త పత్రిక విలేఖరి చుట్టాలైన తమ వారికి సహకరిస్తూ భూమి సమీపంలోకి వచ్చి వారితో కలిసి మా కుటుంబ సభ్యులను భయపెడు తున్నాడు. ప్రముఖ పేపర్ విలేకరినని చెప్పుకొని అధికారులను సైతం భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు, అంతేకాకుండా ఈయన రావెల్లి శివారు సర్వేనెంబర్ 288లోకి వచ్చి మా కుటుంబ సభ్యులపైన భౌతిక దాడులు దిగే ప్రయత్నం చేస్తున్నాడు. కాబట్టి సంబంధిత విలేకరిపై రెవెన్యూపరమైన చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని తూప్రాన్ డివిజన్ అధికారి జయచంద్రారెడ్డికి కాస్త కబ్జాలో ఉన్న కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు.

# ఈవీఎంల టాంపరింగ్ ను తోసిపుచ్చిన సిఇసి

- **ఇవిఎంలను తప్పు పట్టడం సరికాదు**
- **ఎగ్జిట్ పోల్స్‌కు అనుకూలంగా ఉంటే కరెక్టా..!**



**న్యూఢిల్లీ, అక్టోబర్ 15 (నిఘా న్యూస్):** ఈవీఎంల ట్యాంపరింగ్ ఆరోపణలను చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ మరోసారి తోసిపుచ్చారు. ఎగ్జిట్ పోల్స్ కు అనుకూలంగా ఉంటే ఇవిఎంలు కరెక్ట్ అని లేకుంటే రాంగ్ అనే వాదన సరికాదన్నారు. ఓటింగ్‌లో పాల్గొనడం ద్వారా ప్రజలే ఈ ప్రశ్నలకు సమాధానాలిస్తారని అన్నారు. ఈవీఎంలు 100 శాతం ఫుల్‌ప్రూఫ్‌గా ఉన్నాయని చెప్పారు. ఈవీఎంల పనితీరుపై బీజేపీయేతర పార్టీలు తరచు వ్యక్తం చేస్తున్న అభిప్రాయాలపై సీఈసీ స్పందించారు. ఈ ఆరోపణలన్నీ నిరాధారమైనవని అన్నారు. మహారాష్ట్ర, జారా?ండ్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే సమయంలోనూ ఇదే ప్రశ్నలు అడిగితే మళ్లీ మళ్లీ ఇదే సమధానమిస్తామన్నారు. కేరళలోని వయనాడ్, మహారాష్ట్రలోని నాందేడ్, పశ్చిమబెంగాల్‌లోని జసిర్‌హట్ లోక్‌సభ స్థానాలు ప్రస్తుతం ఖాళీగా ఉన్నాయి. కాగా, 288 మంది సభ్యులున్న మహారాష్ట్ర అసెంబ్లీ గడువు నవంబర్ 26తో ముగుస్తోంది. ఈలోపు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. 81 స్థానాలున్న జారా?ండ్ అసెంబ్లీ గడువు వచ్చే ఏడాది జనవరి 5వ తేదీతో ముగుస్తుంది. మహారాష్ట్రలో బిజీపీ, శివసేన, ఎన్‌సీపీతో కూడిన మహాయుతి ప్రభుత్వం అధికారంలో ఉండగా, జారా?ండ్‌లో జెఎంఎం అధికారంలో ఉంది.

# వ్యాపారస్తులకు పది రూపాయల.. నాణ్యతపై అవగాహన




**తిరుపతి, అక్టోబర్ 15 (నిఘా న్యూస్):** రూ.10 నాణెం చెల్లుబాటు అవుతుందని ఆర్‌బిఐ అధికారికంగా ప్రకటించిందని అని యూనియన్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ సయ్యద్ రఫిక్ అలీ, అసిస్టెంట్ మేనేజర్ దోనేంపూడి పార్థసారథి మంగళవారం బేరివీధిలోని బ్యాంకు ఆవరణలో కొంత మంది చిల్లర వ్యాపారస్తు లకు తెలిపారు. తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని ఈ సందర్భంగా గుర్తు చేశారు.రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశాలు సూచనలు మేరకు కొంతమంది వ్యాపారస్తులకు 10 నాణ్యలను అందజేశారు. 10నాణెం చెల్లుబాటు పై స్పష్టత ఇస్తూ వాటిని అందరూ విరివిగా వాడాలని కోరారు. వర్షాకాలంలో నోట్లు కంటే నాణ్యాలు పదిలమన్నారు. 10 నాణేలను అన్ని రకాల లావా దేవీలకు ఉపయోగించుకోవచ్చుని, ఎటువంటి ఆంక్షలు లేవని తెలిపారు.


## కోణార్క్ ఎక్స్?ప్రెస్?లో 10 కేజీల గంజాయి స్వాధీనం




**మధిర, అక్టోబర్ 15 (నిఘా న్యూస్):** మధిర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో 10 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ జంపాల రామ్మూర్తి తెలిపారు.స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐ రామ్మూర్తి మాట్లాడుతూ,మధిర రైల్వే స్టేషన్ లో రోజు వారి తనిఖీలలో భాగంగా రెండో నెంబర్ ప్లాట్? ఫాంపై అగి ఉన్న భువనేశ్వర్ నుండి ముంబై సెంట్రల్ వెళ్లే కోణార్క్ ఎక్స్?ప్రెస్?లో మంగళవారం సిబ్బందితో కలిసి తనిఖీలు చేపట్టగా 10 కేజీల గంజాయి ప్యాకెట్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులు ఎవరనేది తెలియలేదని చెప్పారు. ఈ తనిఖీల్లో సిబ్బంది ముస్తఫా,రియాజ్ గోపయ్య, గోపి, రాధాకృష్ణ పాల్గొన్నారు.

## పేదలకు విద్యను దూరం చేస్తున్న ప్రభుత్వం

### తక్షణమే పెండింగ్ స్కాలర్షిప్ లను విడుదల చేయాలి



**వలిగొండ, అక్టోబర్ 15 (నిఘా న్యూస్):** వలిగొండ తెలంగాణ రాష్ట్రంలో పేద మధ్యతరగతి విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం చదువుని దూరం చేస్తుందని ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ నాయకులు బుగ్గ ఉదయ్ కిరణ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థులకు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ లను సకాలంలో విడుదల చేయకపోవడం వలన పేద, మధ్యతరగతి విద్యార్థులను విద్యకు దూరం చేయాలనే రాష్ట్ర ప్రభుత్వం చూస్తుందన్నారు. ఇప్పటికే పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ కొన్ని సంవత్సరాల నుంచి పెండింగ్ లోనే ఉన్నాయన్నారు. విద్యార్థులు పూర్తిస్థాయి విద్యను అభ్యసించిన తర్వాత వారి సర్టిఫికెట్స్ కోసం కళాశాలకు వెళ్లగా ఫీజులు కట్టాలని ప్రవేట్ కళాశాలల యజమాన్యాలు విద్యార్థులను వేధిస్తున్నాయన్నారు. నేటికీ పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ లు సుమారు 8,200 కోట్ల రూపాయల స్కాలర్షిప్ లో పెండింగ్ లో ఉన్నాయన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో స్కాలర్షిప్ లు ఇవ్వక విద్యార్థులను ఇబ్బంది పెట్టిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్న విద్యార్థులకు ఇచ్చే స్కాలర్షిప్ ల గురించి మాట్లాడడం లేదన్నారు. ఇప్పటికైనా విద్యార్థులకు ఇచ్చే స్కాలర్షిప్ లు వెంటనే విడుదల చేయాలని పేద, మధ్యతరగతి విద్యార్థులను విద్యకు దూరం చేసే ప్రయత్నం చేస్తే విద్యార్థులతో భారీ ఎత్తున ఉద్యమాలు చేపడతామని ప్రకటించారు.

# ఎపిలో మద్యం పాలసీ ఖరారు.. నేటి నుంచే కొత్త పాలసీ అమలు

### డిజిటల్ పేమెంట్లకు అనుమతి

**అమరావతి, అక్టోబర్ 15 (నిఘా న్యూస్):** ఏపీలో నూతన మద్యం పాలసీ తేదీ ఖరారైంది. ఈనెల 16 నుంచి అంటే గురువారం నుంచే రాష్ట్రంలో నూతన మద్యం పాలసీ అమలులోకి రానుంది. ప్రతి మద్యం దుకాణంలోనూ డిజిటల్ పేమెంట్స్ జరిగేలా నిర్ణయం తీసుకుంది సర్కార్. గత ప్రభుత్వ హయాంలో డిజిటల్ పేమెంట్లకు గండిపడగా, కూటమి ప్రభుత్వం మాత్రం డిజిటల్ పేమెంట్లు అందుబాటులోకి తీసుకుని వచ్చింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి డిజిటర్ పేమెంట్లు గణనీయంగా పెరిగాయి. జూన్ నుంచి ప్రతినెలా 9 శాతం పెరిగాయి. డిజిటల్ పేమెంట్ పద్దతిని అవలంభించడం ద్వారా మద్యం అమ్మకాల్లో పారదర్శకత పెరిగింది. దీని ద్వారా ప్రభుత్వ ఖజానాకు భారీ మొత్తంలో ఆదాయం లభించనుంది. రాష్ట్ర పరిపాలనకు ఆ నిధులు ఉపయోగపడనున్నాయి. ఇకపై రాష్ట్ర వ్యప్తంగా అన్ని లిక్కర్ షాపుల్లోనూ నాణ్యమైన మద్యాన్ని సరఫరా చేయనుంది ప్రభుత్వం. అన్ని షాపుల్లోనూ ప్రీమియం బ్రాండ్స్ అందుబాటులోకి రానున్నాయి. మరోవైపు మద్యం టెండర్ల పక్రియ పారదర్శకంగా జరిగింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు వెల్లువెత్తాయి. ప్రతి మద్యం దుకాణంలోనూ ఆన్‌లైన్ పేమెంట్స్ అందుబాటులోకి వచ్చాయి. లాటరీ పక్రియ విజయవంతం అయ్యింది. అలాగే టెండర్ల కోసం విదేశాల నుంచి దరఖాస్తులు పోటెత్తాయి. రాష్ట్ర వ్యాప్తంగా 3396 మద్యం దుకాణాలకు గాను 89882 దరఖాస్తులు వచ్చాయి. ఆంధ్రప్రదేశ్‌లో నూతన మద్యం పాలసీ అత్యంత పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. ఏపీలోని 3,396 మద్యం దుకాణాలకు దరఖాస్తులు స్వీకరించగా, రికార్డుస్థాయిలో 89,882 అప్లికేషన్లు వచ్చినట్లు ఆయన చెప్పారు. ఒక్కో షాపునకు సగటున 25 మంది దరఖాస్తు చేశారని మంత్రి కొల్లు వెల్లడిరచారు. దీని ద్వారా ఏపీ ప్రభుత్వానికి రూ.1,798 కోట్ల ఆదాయం వచ్చినట్లు ఆయన తెలిపారు. సోమవారం లాటరీ నిర్వహించి మద్యం షాపులు కేటాయించినట్లు మంత్రి చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో ఈనెల 16 నుంచి నూతన మద్యం పాలసీ ద్వారా విక్రయాలు జరగనున్నట్లు వెల్లడిరచారు. దరఖాస్తుల స్వీకరణ, మద్యం షాపుల కేటాయింపు సజావుగా జరిగింది. ఇకపై ఏపీలో మద్యం విక్రయాల్లో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు. ఉదయం 10 నుంచి రాత్రి 10 వరకు మాత్రమే లిక్కర్ అమ్మకాలు జరుగుతాయి. ఈ మేరకు ఎక్సైజ్ శాఖకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాం. కొత్త బ్రాండ్స్‌ను టెండర్ కమిటీ ద్వారా ఫైనల్ చేసి తీసుకుంటాం. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది. వైసీపీ హయాంలో ఇసుక, మద్యం విచ్చలవిడిగా అమ్మి జగన్ సొమ్ము చేసుకున్నారు. నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ నిబంధనలు పాటించకుండా ఇసుక తవ్వకాలు చేయడం వల్ల అనేక కేసులు నమోదు అయ్యాయి. అసలు జగన్ సర్కార్‌లో ఎంత ఇసుక తీశారో, ఎంత మేర విక్రయాలు జరిగాయో లెక్కలే లేవు. వైసీపీ చేసిన ఇలాంటి పనుల వల్ల ప్రజలపై భారం పడిరది. తాజాగా ఏపీలో108 ఇసుక రీచ్‌లు గుర్తించాం. ఈనెల 16న 40 రీచ్‌లను ఓపెన్ చెయ్యడానికి సిద్ధంగా ఉన్నాం. రాబోయే రెండు నెలల్లోపే ఉచిత ఇసుక అందుబాటులోకి వస్తుందని మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడిరచారు.



# సిద్దాపూర్ భూసేకరణలో అక్రమాలు

**సిద్దాపూర్ ఇండస్ట్రియల్ పార్క్ కోసం చేసిన భూ సేకరణ అవకతవకలపై పూర్తి ఆధారాలతో ఎమ్మెల్యే ఫిర్యాదు**



**షాద్‌నగర్/కొత్తూరు, అక్టోబర్ 15(నిఘా న్యూస్):** మండలంలోని సిద్దాపూర్ గ్రామంలో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు కోసం చేసిన భూసేకరణలో జరిగిన అవకతవకలు, భూ ఆక్రమణలపై మంగళవారం షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలంగాణ విజిలెన్స్ కమిషనర్ యం.జి. గోపాల్ కి ఫిర్యాదు చేశారు. సిద్దాపూర్ గ్రామంలో సర్వే నెంబర్ 252 (122-00 ఎకరాల),278 (ఎకరాలు.66-29), మరియు సర్వే నెంబర్ 361 (ఎకరాలు.14-05 గుంటలు) లలో దాదాపు 230 ఎకరాల 10 గుంటల భూమిలో ఇండస్ట్రియల్ పార్కు అభివృద్ధి చేయుటకు గత ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నారు. అయితే మొత్తం సేకరించిన భూమిలో దాదాపు 140 ఎకరాల భూమి అసైన్ భూమి, మిగతాది భూమి ప్రభుత్వం. భూమి సేకరణకు సంబంధించి ఫాం-సి నోటిఫికేషన్ ను జారీ చేసి దాదాపు 250 మంది రైతులను నుంచి 240 ఎకరాల 16 గుంటల భూమిని సేకరణ చేసినట్లు ప్రకటించి భూమి పరిహారం డబ్బులను వారి ఖాతాలకు జమచేయటం జరిగింది. అయితే సిద్దాపూర్ గ్రామానికి చెందిన అసైన్డ్ పట్టాదారులు, ఖాస్తుదారు రైతులు భూసేకరణలో జరిగిన అక్రమణాలు ఎమ్మెల్యే దృష్టికి తెస్తూ, దాదాపు 80 మంది వ్యక్తులు భూ రికార్డులలో వారి పేరు నమోదు కాకున్నా పరిహారాన్ని పొందారు. అలాగే కొంత మంది వ్యక్తులు రెవెన్యూ రికార్డులలో వారి పేరుపై నమోదైన విస్తీర్ణం కన్నా అధిక పరిహారం పొందారని తెలిపారు. ఇట్టి విషయంపై లోతైన దర్యాప్తు చేసి భూసేకరణలో అక్రమణలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే శంకర్ విజిలెన్స్ కమిషనర్ కు పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేశారు.



## ఆరు నెలల్లోగా... ఎఫ్‌టిఎల్ నిర్ణయించండి

**రామంతపూర్ పెద్ద చెరువుపై హైకోర్టు ఆదేశం**

**రామంతాపూర్, అక్టోబర్ 15(నిఘా న్యూస్):** రామంతాపూర్ పెద్ద చెరువు ఎఫ్ టి ఎల్ ను 6 నెలల్లో నిర్ధారించాలని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఫెన్సింగ్ ఏర్పాటుకు ముందు, నివాసితుల నుంచి అభ్యంతరాలు స్వీకరించిన తర్వాతే ఎఫ్ టి ఎల్ ఖరారు చేయాలని సూచించింది. 2005లో దాఖలైన పిటిషన్ పై విచారణ ముగిసిందని హైకోర్టు తుది ఉత్తర్వులు జారీ చేసింది.

## దేవాలయ రక్షణలో విఫలమైన ప్రభుత్వం

**బీజేపీ కార్పొరేటర్ సునీత యాదవ్**



**మల్కాజిగిరి, అక్టోబర్ 15 (నిఘా న్యూస్):** గత కొద్ది కాలంగా జంట నగరాలలో దుర్గామాత విగ్రహాలపై ముష్కరులు చేస్తున్న దాడుల మీద నిరసనగా మంగళవారం మౌలాలి డివిజన్ లోని ఓల్డ్ సఫిల్ గూడ నుండి సంతోషిమాత చౌరస్తా వరకు స్థానిక కార్పొరేటర్, డివిజన్ బిజెపి అధ్యక్షులు సాయిబాబు ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ సునీత యాదవ్ మాట్లాడుతూ హిందూ దేవాలయాలను రక్షించడంలో ఈ ప్రభుత్వం పోలీస్ వ్యవస్థ పూర్తిగా విఫలమైందని, దీనికి నైతిక బాధ్యత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, పోలీసు శాఖదే అని ఆమె రాష్ట్ర ప్రభుత్వ తీరును విమర్శించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి అసెంబ్లీ కన్వీనర్ మల్కాజిగిరి బిజెపి సీనియర్ నాయకులు చంద్రశేఖర్ యాదవ్ మల్కాజిగిరి అసెంబ్లీ ఓబిసి కన్వీనర్ కిరణ్, మౌలాలి డివిజన్ బిజెపి ఉపాధ్యక్షులు మల్లారెడ్డి, శ్రీనివాస్, శివ గౌడ్ వెంకటేష్, ఓబీసీ నాయకులు మహేష్, మహిళా అధ్యక్షురాలు రాధాబాయి, అరుణ, డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు మురళి, కిరణ్ యాదవ్ భరత్ భూషణ్ యాదవ్ తదితరులు ఉన్నారు.

## తప్పించుకు తిరుగుతున్న శిక్ష పడ్డ నేరస్తుడు

**నేరస్తుడిని కోర్టులో హాజరు పరిచిన పోలీసులు**



**అడ్డగూడూరు, అక్టోబర్ 15 (నిఘా న్యూస్):** శిక్ష పడి గత మూడు సంవత్సరముల నుండి తప్పించుకుని తిరుగుతున్న నేరస్తుని పట్టుబడి చేసిన అడ్డగూడూరు పోలీసులు. వివరాల్లోకి వెళితే గోలి శంకర్ (48) ఇతనిపై 2020 సంవత్సరంలో కేసు నమోదు అయినందున అట్టి కేసులో విచారణ తర్వాత భువనగిరి కోర్టు వారు రెండు సంవత్సరములు శిక్ష విధించారు. పైకోర్టులో అప్పీలు చేయుటకు బెయిల్ పై బయటకు వచ్చిన నేరస్తుడు, గత మూడు సంవత్సరాల నుంచి తప్పించుకొని తిరుగుతున్నాడు. అతనిని ఎస్సై డి.నాగరాజు ఆదేశాల మేరకు నిఘా ఉంచి పక్కా సమాచారంతో హెడ్ కానిస్టేబుల్ రామనర్సయ్య, కానిస్టేబుల్ రజనీకాంత్ ఎంతో చాకచక్యంగా పట్టుబడి చేసి కోర్టులో హాజరు పరచడం జరిగింది. తప్పించుకొని తిరుగుతున్న నేరస్తున్ని ఎంతో కష్టపడి పట్టుకున్నందుకు గాను ఎస్.ఐ.డి.నాగరాజు హెడ్ కానిస్టేబుల్ రామ నర్సయ్యని,కానిస్టేబుల్ రజనీకాంత్ ని అభినందించారు.

## గాంధీ భవన్‌లో.. మెదక్ జిల్లా కాంగ్రెస్ నేతలు సమీక్ష



**పటాన్‌చెరు, అక్టోబర్ 15 (నిఘా న్యూస్):** ఏఐసీసీ ఇంచార్జి దీపా దాస్ మున్షీ, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో గాంధీ భవన్ లో మంగళవారం స్థానిక సంస్థల, పట్టా బద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై ఉమ్మడి మెదక్ జిల్లా సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా మంత్రి దామోదర రాజా నరసింహ, పొన్నం ప్రభాకర్, ఏఐసీసీ సెక్రటరీ విశ్వనాథన్, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎం. ఏ ఫహీం, కాంగ్రెస్ నాయకులు నీలం మధు, గాలి అనిల్ కుమార్, డీసీసీ అధ్యక్షులు సంగారెడ్డి - నిర్మల జగ్గా రెడ్డి, సిద్దిపేట-నర్సారెడ్డి(ఇంచార్జ్ గజ్వేల్), మెదక్-ఆంజనేయులు గౌడ్, నియోజికవర్గ ఇంచార్జీలు నర్సాపూర్-ఆవుల రాజిరెడ్డి,దుబ్బాక-చెరుకు శ్రీనివాస్ రెడ్డి,సిద్దిపేట- పూజల హరి కృష్ణ ఉమ్మడి మెదక్ జిల్లా టీపీసీసీ ఆఫీస్ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఇంటికి సంక్షేమం ప్రతి వాడకు అభివృద్ధి లక్ష్యంతో పాలనను కొనసాగిస్తుందన్నారు. రేవంత్ రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఇప్పటికె ఐదు గ్యారెంటీలను అమలు చేసి ప్రజలందరికీ అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ పట్ల విశ్వాసంతో ఉన్నారని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడంతో స్థానిక సంస్థల్లో సైతం ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. స్థానిక సంస్థలు ఎన్నికల్లో పోటీ చేసే ఆశావాహులు ప్రజల మద్దతు చూరగొనేలా పనిచేయాలని పిలుపునిచ్చారు.



అంబర్ పేట పోచమ్మ బస్తీ అమ్మవారు నవరాత్రుల పూజలు అందుకున్న తర్వాత మంగళవారం ఏడుపాయల వన దుర్గమ్మ అమ్మవారి సమక్షంలో నిమజ్జనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బస్తీ సంక్షేమ సంఘం నేతలు ఏ. గోవర్ధన్ డి. పాండు తదితరులు ఉన్నారు.

- అంబర్‌పేట, అక్టోబర్ 15 (నిఘా న్యూస్):

## ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలి

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్**

**హైదరాబాద్, అక్టోబర్ 15(నిఘా న్యూస్):** రాష్ట్రంలో విద్యారంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా భ్రష్టు పట్టించిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పెండిరగ్‌లో ఉన్న రీయింబర్స్‌మెంట్ బకాయిలు, స్కాలర్‌షిప్‌లను వెంటనే చెల్లించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. గురుకుల భవనాలకు అద్దె చెల్లిస్తలేరు. కాలేజీల యాజమాన్యాలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తలేరు. కనీసం అన్నం పెట్టలేని స్థితికి కాంగ్రెస్ ప్రభుత్వం దిగజారిందని కేటీఆర్ విమర్శించారు. చదువు పక్కనపెట్టి విద్యార్థులు, కాలేజీ యాజమాన్యాలు రోడ్లపై ధర్నాలు చేసే దుస్థితి తెచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ, పీజీ ప్రైవేట్ కాలేజీలను నిరవధికంగా మూసివేయటంతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు చెల్లించకుండా పేద విద్యార్థులను చదువుకు దూరం చేస్తున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీ కోసం రూ. లక్షా 50 వేల కోట్లు ఖర్చు చేసే కాంగ్రెస్ సర్కార్ దగ్గర అదే ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు ఇవ్వటానికి పైసలు లేవా రాష్ట్రానికి విద్యా శాఖ మంత్రి లేదు, ముఖ్యమంత్రికి విద్యారంగంలో సమస్యలను తెలుసుకునే ఓపిక లేదు. రాష్ట్రంలో విద్యార్థులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాల్సిందిపోయి.. ఎంతసేపు ఢల్లీకి మూటలు పంపించే పనిలోనే ముఖ్యమంత్రి బిజీగా ఉన్నాడు. లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో రేవంత్ రెడ్డి సర్కార్ చెలగాట మాడుతోంది. ఢిల్లీకి మూటలు పంపించటంపై ఉన్న శ్రద్ధ విద్యార్థులకు మేలు చేయటంలో లేదా, కాలేజీలు నిరవధికంగా బంద్ చేస్తామని హెచ్చరించినా, సర్కారుకు చీమ కుట్టినట్లైనా లేదా? వెంటనే రీయింబర్స్‌మెంట్ బకాయిలు, స్కాలర్‌షిప్‌లు చెల్లించాలి. విద్యార్థులకు అన్యాయం చేస్తామంటే బీఆర్ఎస్ సహించదు అని కేటీఆర్ తేల్చిచెప్పారు.

## నేవీ రాడార్ స్టేషన్ నిర్మాణాన్ని అడ్డుకోవాలి

**బిఆర్ఎస్వి జిల్లా అధికార ప్రతినిధి దత్తాత్రేయ రావు**



**వికారాబాద్, అక్టోబర్ 15 (నిఘా న్యూస్):** ప్రకృతికి నిలయమైన దామరగుండంలో నిర్మిస్తున్న నేవి రాడార్ స్టేషన్ నిర్మాణాన్ని నిలిపివేయాలని బి.ఆర్.ఎస్వి జిల్లా అధికార ప్రతినిధి దత్తాత్రేయ రావు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్వి జిల్లా అధికార ప్రతినిధి దత్తాత్రేయ రావు ఆధ్వర్యంలో తాండూరు పట్టణ కేంద్రం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దామరగుండం అడివిలో మనిషి ఆరోగ్యానికి అవసరమయ్యే ఎన్నో ఔషధ గుణాలు ఉన్న మొక్కలు ఉన్నాయని తెలిపారు. అరుదైన పక్షులు, అనేక జంతు జాతులు ఉన్న ఈ అడవి ప్రాంతంలో ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో జీవనం గడుపుతున్నారని వెల్లడించారు. నేవి రాడార్ స్టేషన్ నిర్మాణమైతే, రేడియేషన్ ప్రభావం వలన ఇక్కడ నివసిస్తున్న పక్షిజాతి, జంతు జాతి పూర్తిగా నశించిపోతాయని వివరించారు. అదేవిధంగా మానవాళికి అందే ప్రాణవాయువు లభించదనే విషయాన్ని గుర్తు చేశారు. 12 లక్షల చెట్లను నరకాలనుకున్న ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు భాను, సాయి, నరేష్, రమేష్, అరవింద్ కుమార్, వినయ్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## చిన్న పడిశాల గ్రామ ప్రజలకు గోదావరి జలాలు

**ఎమ్మెల్యే చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన కొప్పుల నిరంజన్ రెడ్డి**



**అడ్డగూడూరు, అక్టోబర్ 15 (నిఘా న్యూస్):** గోదావరి జలాల కోసం ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న అడ్డగూడూరు మండలం చిన్న పాడిశాల గ్రామ ప్రజలకు గోదావరి జలాలు మోత్కూర్ బిక్కేర్ వాగు ద్వారా వస్తుండడంతో నీటి రాకను ఆర్షిస్తూ చిన్నపాడిశాల చెక్ డాం వద్ద సింగిల్ విండో చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చిత్రపటానికి పాల భిషేకం చేశారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే మందుల సామేల్ చొరవతో ఇక్కడి ప్రాంతం అభివృద్ధి అవుతుందని పైరు, పంటలకు సరిపడా నీరు కల్పిస్తున్నందుకు గాను ఎమ్మెల్యేకు రైతుల పక్షాన ధన్యవాదాలు తెలిపారు.

## అద్దె చెల్లించ లేదని గురుకుల పాఠశాలకు తాళం

**ఇప్పటివరకు 14 లక్షల 80 వేల బాకీ**



**వేములవాడ, అక్టోబర్ 15(నిఘా న్యూస్):** గత ఎనిమిది నెలలుగా కిరాయి చెల్లించడం లేదని గురుకుల పాఠశాలకు భవన యజమాని తాళం వేసిన సంఘటన జిల్లాలో చోటుచేసుకుంది. వేములవాడ పట్టణంలోని మొదటి బైపాస్ రోడ్‌లో గత ఐదు సంవత్సరాలుగా గురుకుల పాఠశాల నిర్వహిస్తున్నారు. తాజాగా, 8నెలల నుండి డబ్బులు రాలేదని, ఇప్పటివరకు 14లక్షల 80వేల రూపాయలు తమకు ప్రభుత్వ నుండి రావాల్సిన కిరాయి డబ్బులు రాకపోవడంతో విసిగి పోయిన భవన యజమాని ఈరోజు ఉదయం పాఠశాలకు తాళం వేశాడు. వెంటనే ప్రిన్సిపాల్ భవన యజమానితో మాట్లాడి డబ్బులు త్వరగా వచ్చే విధంగా చూస్తానని హామీ ఇవ్వడంతో, తాళం తీయ డంతో విద్యార్థులు పాఠశాలకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ యజమానికి రావలసిన డబ్బులు ప్రభుత్వ ఫైనాన్స్ విభాగం వద్ద పెండింగ్ లో ఉందని త్వరగా డబ్బులు వచ్చే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు.

## బతుకమ్మ కుంటను జర సూడుండ్రి

**హైడ్రా కమిషనర్ ను కలిసిన విహెచ్**



**అంబర్‌పేట్, అక్టోబర్ 15(నిఘా న్యూస్):** హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను కలసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపిన మాజీ పీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎంపీ వి.హనుమంత రావు. ఈ సందర్భంగా విహెచ్ అంబర్ పేట బతుకమ్మ కుంట భూ వ్యవహారంపై ఆయనతో చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పి.నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## గాజులరామారంలో అడ్డగోలుగా అక్రమ నిర్మాణాలు



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 15 (నిఘా న్యూస్):** గాజుల రామారం సర్కిల్ పరిధిలోని రోజు రోజుకూ అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. మున్సిపల్ అధికారులు మాత్రం కళ్ళు మూసుకొని ఇట్టి నిర్మాణాలకు అనుమతులను ఇస్తున్నారు. వివరాల్లోకి వెళితే గాజుల రామారం సర్కిల్ పరిధిలోని మహాదేవపురం ఐశ్వర్య లే అవుట్, గాజుల రామారం వోక్షిత ఎన్ క్లేవ్ పరిధిలోని ఇష్టానుసారంగా సెట్ బ్యాక్స్, ఫైర్ సేఫ్టీ నిబంధనలు ఉల్లంఘించి నిర్మాణాలు చేపడుతున్నారు. సదరు నిర్మాణ దారులకు అధికారులు సహకరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. అయినా ఇవేమీ పట్టించుకోకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు టౌన్ ప్లానింగ్ అధికారులు వెనకుండి సహకరిస్తూ అందినకాడికి దండుకుంటున్నారు. బిల్డర్లు మున్సిపల్ చట్టాలను ఉల్లంగించినా అధికారులు మౌనం వహించడం గమనార్హం. సర్కిల్ పరిధిలోని జీం2 అంతస్థులకి అనుమతులు తీసుకుని ఎన్‌ఓసీ రిలీజ్ అయ్యాక ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపడుతున్నారు. ఈ అక్రమ నిర్మాణాల వల్ల ప్రభుత్వానికి భారీగా గండి పడుతున్నా, తమ జేబులు నిండితే చాలు అన్నట్లుగా అధికారుల తీరు ఉండడం విశేషం. సదరు నిర్మాణదారులు స్థానిక నాయకుల అండదండలతో, అధికారులతో కుమ్మక్కై అక్రమాలను సక్రమాలుగా మారుస్తూ రెచ్చిపోతున్నారు. అక్రమ నిర్మాణాలను వదిలేస్తూ జేబులు నింపేసుకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నా, అనేవాళ్ళు అంటూనే ఉంటారు. మనం చేసే పని చేసుకుందాం అన్నట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు తరచుగా వినిపిస్తున్నాయి. యదా రాజా, తథా ప్రజ అన్నట్లుగా ఉన్నతాధికారుల అడుగు జాడల్లోనే కిందిస్థాయి సిబ్బంది నడుస్తున్నారు. అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న తీరుతో నిబంధనలకు పాతరేస్తూ విచ్చల విడిగా బహుళ అంతస్తుల భవనాలు వెలుస్తున్నాయి. జీహెచ్‌ఎంసీ ఆదాయానికి గండి కొడుతూ వందల సంఖ్యలో నూతన భవనాల అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. అక్కడ ఉన్న స్థలానికి కడుతున్న నిర్మాణానికి ఎక్కడా పొంతన లేకుండా పోతుంది.

### వందల కోట్ల ఆదాయానికి భారీగా గండి..

గాజుల రామారం సర్కిల్ పరిధిలోని సాగుతున్న నిర్మాణాలతో వలన జీహెచ్‌ఎంసీకి భారీగా ఆదాయం చేకూరాలి. కానీ మున్సిపల్ అధికారుల తీరుతో సంస్థ ఆదాయానికి అధికారులే గండి కొడుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులు ఇప్పటికైనా అక్రమ నిర్మాణాలపై దృష్టి సారిస్తారో లేదో వేచి చూడాలి మరి.



Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com